# నివాస్ న్యూస్

## తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 492 ఎడిటర్ : బజ్జూర్ల శ్రీనివాస్, శనివారం.18.10.2025 పేజీలు :6 వెల : రూ.4


## రిపోర్టర్లు కావలెను

నివాస్ న్యూస్ దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ క్రైమ్ రిపోర్టర్లు నియోజక వర్గాల వారీగా ఆర్ సి ఇన్‌చార్జిలు మరియు రిపోర్టర్లు కావలెను

ఫోన్ నెంబర్ : 8099995078 97058 52875

## నివాస్ న్యూస్ డిజిటల్ పేపర్ కోసం స్కాన్ చేయండి


## స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు నిర్వహిస్తారు?




హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 17

ప్రభుత్వం, ఎలక్షన్ కమిషన్‌ను ప్రశ్నించిన తెలంగాణ హైకోర్టు రెండు వారాల సమయం కావాలని కోరిన ప్రభుత్వం, ఎలక్షన్ కమిషన్ దీంతో రెండు వారాలకు విచారణ వాయిదా వేసిన తెలంగాణ హైకోర్టు.

## అమరావతి : సచివాలయంలో గనుల శాఖపై సీఎం చంద్రబాబు సమీక్ష.




ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ అక్టోబర్ 17

రాష్ట్రంలో అమలవుతున్న ఉచిత ఇసుక విధానంపైనా సమీక్ష. సీఎం సమీక్షలో పాల్గొన్న మంత్రి కొల్లు రవీంద్ర, ఉన్నతాధికారులు. రూ.3,320 కోట్ల ఆదాయార్జన లక్ష్యంగా పెట్టుకున్నట్లు వివరించిన అధికారులు. ప్రభుత్వ చర్యల వల్ల 34 శాతం మేర అదనంగా ఆదాయం వస్తుందన్న అధికారులు. ఖనిజాల ఉత్పత్తిలో 72 శాతానికి పైగా అదనపు ఆదాయం వస్తుందని స్పష్టం.

## ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆసక్తికర ట్వీట్.



ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ అక్టోబర్ 17

త్వరలో 'సేనతో సేనాని' కార్యక్రమం నిర్వహిస్తాం. మన నేల కోసం కలిసి నడుద్దాం. రాజకీయ వ్యవస్థలో యువతను భాగస్వామ్యం చేయాలి. మార్పు కోరుకుంటే రాదు. ప్రయత్నిస్తే వస్తుంది : ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్

## జూబ్లీహిల్స్‌లో భారీ మెజార్టీతో గెలుస్తాం - మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి



హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 17

2 పార్టీలకు కలిపి ఎన్ని ఓట్లు వస్తాయో.. కాంగ్రెస్ పార్టీకి అన్ని ఓట్లు వస్తాయి-కోమటిరెడ్డి 20 నెలల్లో ఎంతో చేశాం-మంత్రి కోమటిరెడ్డి రానున్న రోజుల్లో అసలైన ఇందిరమ్మ రాజ్యం చూస్తారు పేదల కళ్లలో ఆనందమే మా ప్రభుత్వ లక్ష్యం-కోమటిరెడ్డి

## తెలంగాణ స్థానిక ఎన్నికలు బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ 'పార్టీ రిజర్వేషన్' అస్త్రం, కీలక నిర్ణయానికి రంగం సిద్ధం

హైదరాబాద్ నివాస్ న్యూస్


అక్టోబర్ 17 తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు సంబంధించి బీసీ రిజర్వేషన్ల అంశం మరోసారి కీలక మలుపు తిరిగింది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలనే రాష్ట్ర ప్రభుత్వ ప్రయత్నానికి సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ తగలడంతో, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన క్యాబినెట్ సమావేశంలో ప్రత్యామ్నాయ వ్యూహాలపై విస్తృత చర్చ జరిగినట్లు తెలుస్తోంది. ప్రభుత్వ పరంగా కాకుండా, రాజకీయ నిర్ణయంతో ముందుకు సాగాలనే ప్రతిపాదన ఇప్పుడు తెరపైకి వచ్చింది. సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో, స్థానిక ఎన్నికల్లో వెనుకబడిన తరగతులకు (బీసీలకు) న్యాయం చేసేందుకు కాంగ్రెస్ పార్టీ పరంగానే 42% రిజర్వేషన్లు అమలు చేసి ఎన్నికలకు వెళ్లాలని మెజార్టీ మంత్రులు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి సూచించినట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. అంటే, న్యాయపరమైన చిక్కులను అధిగమించేందుకు, టికెట్ల కేటాయింపులో పార్టీ తరపున ఈ రిజర్వేషన్లను పాటించడం ద్వారా బీసీలకు అండగా



నిలవాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఈ ప్రతిపాదన రాష్ట్రంలోని బీసీ వర్గాలకు సామాజిక న్యాయం కల్పించాలనే ప్రభుత్వ సంకల్పానికి నిదర్శనంగా కనిపిస్తోంది. మంత్రుల సూచనల మేరకు, ఈ కీలక రాజకీయ ప్రతిపాదనపై ఈ నెల 19న జరిగే తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టి పి సి సి) పొలిటికల్ అఫైర్స్ కమిటీ (పి ఏ సి) సమావేశంలో తుది నిర్ణయం తీసుకోనున్నారు. పార్టీపరంగా రిజర్వేషన్ల అమలుకు సంబంధించిన విధివిధానాలు, ఎన్నికల వ్యూహాలపై ఈ సమావేశంలో లోతుగా చర్చ జరగనుంది. రాజకీయంగా ఈ నిర్ణయం పట్ల సానుకూలత వ్యక్తమైతే, తదుపరి అడుగులకు మార్గం సుగమం అవుతుంది. టి పి సి సి పీఏసీ సమావేశంలో గ్రీన్ సిగ్నల్ లభించిన వెంటనే, ఈ నెల 23న రాష్ట్ర క్యాబినెట్ మరోసారి సమావేశం కానుంది. ఈ భేటీలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు పార్టీపరంగా 42 శాతం రిజర్వేషన్ల అమలు నిర్ణయాన్ని అధికారికంగా ప్రకటించే అవకాశం ఉంది. ఈ ప్రకటనతో తెలంగాణ రాష్ట్రంలో స్థానిక ఎన్నికల ప్రక్రియ వేగవంతమై, బీసీల రాజకీయ భాగస్వామ్యంపై ఒక స్పష్టత వచ్చే అవకాశం ఉంది. ఈ మొత్తం పరిణామం బీసీల సంక్షేమం పట్ల కాంగ్రెస్ పార్టీ నిబద్ధతను తెలియజేసే చర్యగా రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు.

## 2026, మార్చి 31లోగా నక్సలిజాన్ని అంతం చేస్తాం..




Amit Shah
@AmitShah

It is a matter of immense pleasure that Abujhmarh and North Bastar in Chhattisgarh that were once terror bases, have today been declared as free from Naxal terror.

Now a trace of Naxalism exists in South Bastar, which will be wiped out soon by our security forces.

Since January 2024, after the BJP government was formed in Chhattisgarh, 2100 Naxalites have surrendered, 1785 have been arrested, and 477 have been eliminated.

These numbers mirror our fierce resolve to decimate Naxalism before the 31st of March 2026.

ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 17

ఛత్తీస్‌గఢ్‌లో ఈ రోజు 170 మంది మావోయిస్టుల లొంగుబాటు నిన్న మహారాష్ట్రలో 61 మంది మావోయిస్టులు లొంగిపోయారు 2024 జనవరి నుంచి లొంగిపోయిన మావోయిస్టులు 2100 మంది 1785 మంది అరెస్ట్ అయ్యారు 477 మంది ఎన్‌కౌంటర్‌లో చనిపోయారు - కేంద్ర హోం మంత్రి అమిత్ షా

## డిజిటల్ అరెస్టుల పట్ల సుప్రీం తీవ్ర ఆందోళన

న్యూఢిల్లీ : నివాస్ న్యూస్ ప్రతినిధి డిజిటల్ అరెస్టుల కేసులు పెరిగిపోతుండడం పట్ల సుప్రీం కోర్టు శుక్రవారం తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ముంబయి ఇడి అధికారి హోదాలో ఫోర్జరీ చేసిన సీల్‌ను కలిగివున్న అరెస్టు ఉత్తర్వులను, ఫోర్జరీ చేసిన జ్యుడీషియల్ అధికారుల నిఘా ఉత్తర్వులను కూడా వారు చూపించడం పట్ల కోర్టు నివ్వెరపోయిందని బెంచ్ పేర్కొంది. ఫోర్జరీ చేసిన కోర్టు ఉత్తర్వులతో, డిజిటల్ అరెస్టు పేరుతో సాగిస్తున్న దురాగతాలను సుమోటోగా తీసుకున్న అత్యున్నత న్యాయస్థానం దీనిపై కేంద్రం, సిబిఐ, హర్యానా ప్రభుత్వాల నుండి స్పందన కోరుతూ నోటీసులు జారీ చేసింది. 27న తదుపరి విచారణ చేపట్టేలోగా దర్యాప్తు స్థితిగతులపై నివేదికను అందజేయాలని ఆదేశించింది. హర్యానాలోని అంబాలాకు చెందిన 70ఏళ్ల మహిళ రాసిన లేఖ నేపథ్యంలో కోర్టు జోక్యం చేసుకుంది. సిబిఐ, ఇడి, జ్యుడీషియల్ అధికారులమని చెప్పుకుని కొంతమంది ఫోన్, వీడియో కాల్స్ చేసి, తనను, తన భర్తను డిజిటల్ అరెస్టు చేసి దాదాపుగా కోటిన్నర రూపాయిలు కాజేయడాన్ని ఆమె ఆ లేఖలో వివరించారు. ఫోర్జరీ చేసిన సుప్రీంకోర్టు ఉత్తర్వులను చూపించారు. తమ జీవితకాలంలో దాచుకున్న మొత్తాలను వివిధ బ్యాంక్ ఖాతాలకు బదిలీ చేసేలా ఒత్తిడి తీసుకొచ్చారని ఆమె ఆ లేఖలో పేర్కొన్నారు. దీంతో అంబాలా సైబర్ క్రైమ్ బ్రాంచ్‌లో రెండు ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యాయి. సాధారణ పరిస్థితుల్లో అయితే దర్యాప్తును వేగవంతం చేయాలనే రాష్ట్ర పోలీసులకు ఆదేశాలు జారీ చేసే వారమని, ఈ కేసులో సుప్రీం కోర్టు పేరుతో అనేక బూటక జ్యుడీషియల్ పత్రాలను ఆ మోసగాళ్ళు సంపాదించడం తీవ్ర ఆందోళన కలిగిస్తోందని జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోమాల్యా బాగ్చిలతో కూడిన బెంచ్ వ్యాఖ్యానించింది.













## బీసీ రిజర్వేషన్ 42 శాతం ఇవ్వాలని రేపు 18 జరగబోయే బందును అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని సిపిఎం హనుమకొండ మండల పశ్చిమ కమిటీ విజ్ఞప్తి చేసింది




**హనుమకొండ జిల్లా అక్టోబర్ 17 న్యూస్**

ఈరోజు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో బీసీ రిజర్వేషన్ అమలు చేసి అనాగరిన వర్గాలకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ జవహర్ కాలనీ సెంటర్లో నిరసన తెలియజేయడం జరిగింది. వీ రాజు అధ్యక్షతన జరిగిన సిపిఎం పార్టీ మండల కార్యదర్శి వి వీరన్న పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలో అత్యధికంగా ఉన్నటువంటి బీసీ జనాభాను 42 శాతం రిజర్వేషన్లు ఇయ్యకుండా కేంద్ర ప్రభుత్వము మోసం చేస్తుందని అనాగరిన వర్గాలకు వ్యతిరేకంగా రాజ్యాన్ని నడుస్తుందని న్యాయమైన డిమాండ్ ను ఆమోదించి తెలంగాణలో గెలిచిన బిజెపి ఎంపీలు ఎమ్మెల్యేలు ముందుగా కేంద్ర ప్రభుత్వానికి ఒప్పించి పార్లమెంట్లు బిల్లు పెట్టి ఆమోదించే ప్రయత్నం చేయాలని లేనియెడల దేశవ్యాప్తంగా రాష్ట్రవ్యాప్తంగా బీసీ వ్యతిరేక పార్టీగా బిజెపి ఉంటుందని ఇప్పటికే ఎస్సీలకు ఎస్టీలకు వ్యతిరేకమైన పార్టీగా ఉందని అన్నారు ఈరోజు రాజ్ భవన్ ముట్టడికి వెళ్లినటువంటి వేలాది మంది సిపిఎం కార్యకర్తలను అరెస్టును ఖండిస్తున్నాం హనుమకొండ జిల్లాలో బీసీ రిజర్వేషన్ కు మద్దతు ఇస్తున్నటువంటి సిపిఎం నాయకత్వాన్ని అరెస్టు చేయడాన్ని ఖండిస్తూ నిరసన కార్యక్రమం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ నాయకులు వీ రాజు సమ్మయ్య ఎల్లయ్య రమ మిల్కీస్ నాయకులు పాల్గొన్నారు

## రేపటి బీసీ. జేఏసీ తల పెట్టిన తెలంగాణ రాష్ట్ర బంద్ కి ఎల్ జేఏసీ సంపూర్ణ మద్దతు బానోతు సునీల్ నాయక్



**హనుమకొండ జిల్లా అక్టోబర్ 17 న్యూస్**

రేపు తల పెట్టిన బీసీ. జేఏసీ యొక్క రాష్ట్ర బంద్ కి మద్దత్తు తెలుపుతూ మేము కూడా స్వచ్ఛంతం గా బంద్ లో పాల్గొంట మనీ సునీల్ నాయక్ ఎల్ జేఏసీ స్టేట్ మెంబర్ గా తెలుపు తున్నము .42% రిజర్వేషన్ కోసం జరిగే ప్రతి పోరాటం లో మేము భాగ స్వామి అవుతా మనీ ఈకా ముందు బీసీ జేఏసీ పిలుపు నిచ్చెన మేము ముందు వరస లో ఉండి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ , కోసం పోరాటాలు చేస్తామని చెప్పినారు. 42% రిజర్వేషన్ కోసం అన్ని పార్టీలు కలిసి రావాలని పిలుపునిచ్చారు. రాబోయే కాలంలో అందరూ ఏకంగా ఉండి రాజ్యధీ కారని సాధిస్తామనీ చెప్పినారు బానోతు సునీల్ నాయక్ ఈ కార్యక్రమంలో బంజారా బంధు మిత్ర అధ్యక్షుడు V.N. నాయక్, ప్రవీణ్ నాయక్, వెంకన్న నాయక్ తదితరులు పాల్గొన్నారు

## కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేత

### కిసాన్ పరివార్ టీం సభ్యులు



మహబూబాబాద్ జిల్లా సీరోల్ అక్టోబర్ 17(నివాస్ న్యూస్) మండలం రూప్ల నాయక్ తండాలో, చిన్న వయసులోనే అనారోగ్యంతో మృతి చెందిన ఇస్లావత్ రవీందర్ దశ దినకర్మకు ప్రముఖ పారిశ్రామికవేత్త యువ దళపతి ననావత్ భూపాల్ నాయక్. విదేశాల్లో ఉన్న కూడా వెంటనే స్పందించి నిరుపేద కుటుంబానికి పదివేల రూపాయలు,ఒక క్వింటా బియ్యం ను అందజేశారు.కిసాన్ పరివార్ సీరోల్ మండల ఇంచార్జ్ బానోత్ విష్ణు నాయక్ , జిల్లా ఇన్చార్జ్, నియోజకవర్గ ఇన్చార్జిల చేతుల మీదుగా బాధిత కుటుంబ సభ్యులకు పదివేల నగదును,రైస్ ను అందజేసి కిసాన్ పరివార్ కుటుంబం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని,భరోసా కల్పించారు. భవిష్యత్తులో కూడా ఇస్లావత్ రవీందర్ కుటుంబానికి అండగా నిలుస్తామని కుటుంబ సభ్యులకు ధైర్యం కల్పించారు.ఈ కార్యక్రమంలో కిసాన్ పరివార్ మండల ఇన్చార్జులు బానోత్ విష్ణు నాయక్, హరిబాబు,ఎడెల్లి వెంకన్న,వెంకటరమణ, తేజావత్ రామ్మూర్తి నాయక్, రవి నాయక్, బానోత్ శంకర్ నాయక్, రామ్మూర్తి, అశోక్,మహేష్,సాయికుమార్, డాక్టర్ అలీ,మూడు సోమాజి నాయక్ మల్లెపంగా విజయ్, జక్కుల యాకన్న,బొమ్మ చంద్రశేఖర్ గ్రామ వాస్తవ్యులు ఇస్లావత్ వెంకన్న,వీరన్న,తేజావత్ వినోద్ నాయక్,తేజావత్ జితేంద్ర, తేజావత్ బాలాజీ నాయక్, ఇస్లావత్ దశరథ్,ఇస్లావత్ భీముడు నాయక్,ఇస్లావత్ కిరణ్ నాయక్ తండా పెద్దలు ఇంకా తదితరులు పాల్గొన్నారు.

## పత్తి వరి మిరప పంటలను పరిశీలించిన జిల్లా వ్యవసాయ అధికారి విజయనిర్మల



కురవి అక్టోబర్ 17 (నివాస్ న్యూస్): మండలం మొగిలిచర్ల గ్రామంలో పంటల పరిశీలన కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి విజయనిర్మల పాల్గొన్నీ పత్తి పంటలు వరి పంటలు మిరప పంటలను పరిశీలించారు. పత్తి పంటపై కొత్తగా వచ్చిన కిసాన్ కపాస్ యాప్ గురించి రైతులతో చర్చించారు. 19.10.2025 నుంచి 24.10.2025 తేదీ వరకు వ్యవసాయ విస్తరణ అధికారుల దగ్గర పత్తి పంట వేసిన ప్రతి రైతు వారి పంటను నమోదు చేయవలసిందిగా కోరారు అలాగే పత్తి రైతులు సీసీఐ వారికి అమ్మ తలుచుకున్నట్లయితే వారి వివరాలను స్లాట్ లో బుక్ చేసుకొని అమ్ముకోవచ్చని తెలియజేశారు దళారుల ప్రమేయం ఉండకుండా ఉ ఒడడానికి ప్రభుత్వ ఏర్పాటు చేసిన కిసాన్ కపాస్ ప్రతిపత్తి రైతు సద్వినియోగం చేసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో ఆమె వెంట మండల వ్యవసాయ అధికారి గుంటక నరసింహారావు వ్యవసాయ విస్తరణ అధికారి రాజేశ్వరి చల్లగుండ్ల ప్రవీణ్, నీలం రమేష్, చల్లగుండ్ల మాధవరావు, వీరభద్రా చారి, నామ రామారావు, ఏపూరి వీరన్న, ఇతర రైతులు పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య పాఠశాల ఒడ్డుగూడెం బ్రాంచ్ నందు ముందస్తు దీపావళి సంబరాలు





నివాస్ న్యూస్ ప్రతినిధి పాల్వంచ:పాల్వంచ పట్టణంలోని ఒడ్డుగూడెం శ్రీ చైతన్య పాఠశాల నందు దీపావళి సంబరాలు ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మిరియాల రాణి మాట్లాడుతూ దీపావళి అంటే దీపాల వరుస అని అర్థం.సంస్కృతంలో దీప అంటే దీపం మరియు ఆవళి అంటే వరుస అనే పదాల నుండి వచ్చింది దీపావళి.అసుర నాశనానికి ధర్మ ప్రతిష్టాపనకు గుర్తుగా అమావాస్యనాడు జరుపుకునే పండుగే దీపావళి.దీపావళి చుట్టూ అనేక కథలు ఉన్నాయి శ్రీకృష్ణుడు సత్యభామ సహకారంతో నరకాసురుని వధించాడు గనుక ప్రజలు ఆనందంతో మర్నాడు ఈ పండుగను జరుపుకుంటారని విద్యార్థినీ విద్యార్థులకు వివరించారు.ఈ సందర్భంగా కొత్తగూడెం జోన్ ఏజీఎం జయప్రకాష్ మాట్లాడుతూ భారతీయ సంస్కృతికి ప్రతిబింబంగా వెలుగొందేవి భారతీయ పండుగలు వాటిలో ఆనందోత్సవాలతో జాతి కులమత వర్గ విభేదాలను విస్మరించి సమైక్యంగా జరుపుకునే పండగే దివ్యదీప్తుల దీపావళి. జగతిని జాగృతం చేసే చైతన్య దీప్తుల శోభావళి. పురాణాలలో ఆ వెలుగుల శబ్ద తరంగాలలో దారిద్య దుఃఖాలు దూరంగా తరిమి వేయబడి లక్ష్మీ కటాక్షం సిద్ధిస్తుందని అంతేకాకుండా వర్ష ఋతువులో ఏర్పడిన తేమ వల్ల పుట్టుకు వచ్చే క్రిమి కీటకాలు బాణాసంచా పొగలకి నశిస్తాయని వివరించారు.ఈ కార్యక్రమంలో ప్రైమరీ ఇంచార్జ్ షమ్స్ ఇరామ్,పి. పి.టి.ఇంచార్జ్ బండారు శిరీష మరియు అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## కారు స్పీడ్ కు కాంగ్రెస్ కతం...!!

**కాంగ్రెస్ పాలనలో బగ్గు మంటున్న యావత్ తెలంగాణ ప్రజానీకం**
**జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో జోష్ నింపిన మాజీ మంత్రి**
**ఎన్నికలు ఏవైనా బీఆర్ఎస్ కే ప్రజలు పట్టం కడతారని ధీమా వ్యక్తం చేసిన**
**మాజీ మంత్రి వర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు గారు**






**నివాస్ న్యూస్ ప్రతినిధి**

హైదరాబాద్ - తేదీ:-17-10-2025 - జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ప్రచారంలో భాగంగా జవహర్ నగర్ లో గల బడి మసీద్ లో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న - రాష్ట్ర మాజీ మంత్రి వర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు గారు అనంతరం వారు మాట్లాడుతూ..రాష్ట్రంలో ప్రజా పాలన కాదు- రాక్షస పాలన నడుస్తుంది ప్రజలు ఎప్పుడు ఎన్నికలు వస్తాయా అని ఎదురుచూస్తున్నారు.ఎన్నికలు ఏవైనా బీఆర్ఎస్ పార్టీ గెలుపు ఖాయమని అన్నారు.కెసిఆర్ ను పోగొట్టుకొని ప్రజలు గోసపడుతున్నారు అని అన్నారు

## మక్తల్ పెద్ద చెరువు మిని ట్యాంక్ బండ్.లో చేప పిల్లలు విడుదల. చేసిన.మంత్రులు




నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా.మక్తల్ పట్టణంలోని పెద్ద చెరువు మిని ట్యాంక్ బండ్ లో చేప పిల్లలు విడుదల చేసిన తరువాత మినీ ట్యాంక్ బండ్ పై ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పాల్గొన్న మంత్రులు దామోదర రాజనర్సింహ,వాకిటి శ్రీహరి ఎమ్మెల్యేలు,కాంగ్రెస్ నాయకులు ఈ సందర్భంగా మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ బీద బడుగు బలహీనర్గాలకు న్యాయం చేసే పార్టీ కాంగ్రెస్ పార్టీ పక్కన కృష్ణమ్మ పారుతున్నా గత పాలకుల నిర్లక్ష్యం వల్ల మక్తల్ ప్రాంతానికి నీళ్లు రాలేదు కాంట్రాక్టర్లను బతికించడానికే గత పాలకులు ప్రాజెక్టులు గత పాలకుల మాటలే తప్ప చేతలు లేవు నీళ్లు అందక వానాకాలం పంటలు పండించిన సందర్భం ఉండేది గత పాలకులు మైక్ పట్టుకున్న ప్రతిసారి జీవో 69,16 అని కాగితాలు చూపించి మాత్రమే కాలం వెళ్ళతీసారు తప్ప ప్రాజెక్టు పూర్తి చేయలేదు ఈ ప్రాంతం వెనుబాటు తనానికి గురి అయిందని గుర్తించి , జీవో నెం 69,14 ద్వారా ఈ ప్రాంతం సస్యశ్యామలం కావాలని నారాయణపేట- మక్తల్-కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును పూర్తి చేసి ఈ ప్రాంతం అభివృద్ధి కావాలని కృషి చేస్తున్న వ్యక్తి మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గత ప్రభుత్వ హయంలో ఈ ప్రాజెక్టు పూర్తి చేయకుండా పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు పూర్తి చివరి అవకాశం కింద నీళ్లు ఇస్తాం జీవో ఇచ్చి కాన్సల్ చేశారు ఈ సందర్భంగా సత్యసాయిబాబా ను గుర్తు చేసుకోవాలి 75 గ్రామాలకు నీరు అందిస్తూ పైపు లైన్ వేస్తే ..అలా కాదు మేము ఎక్కువ చదివాం మాకు ఎక్కువ తెలుసని ఈ ప్రాజెక్టు మూసివేశారు కాంట్రాక్టర్ల కోసం పక్కనే ఉన్న ప్రాజెక్టు మూసివేసి ఇక్కడ ఉన్న నీళ్లను శ్రీశైలం దగ్గర ఏలూరు బ్యాక్ వాటర్ కి తరలించి అక్కడినుండి నాగర్ కర్నూలు టు జడ్చర్ల టు మరికల్ నుండి నారాయణ పేట,మక్తల్ కి నీళ్లు ఇచ్చే పరిస్థితి 30 కిలోమీటర్ల దూరంలో కృష్ణమ్మ నీళ్లు ఇస్తుంటే 330 కిలోమీటర్ల దూరం టెలర్స్ పెట్టడం జరిగింది కాంట్రాక్టర్లను బతికించడానికే గత పాలకులు ఈ నిర్ణయం పాలమూరు రంగారెడ్డి కాలువల నీళ్లు ఇస్తాం అని కథలు చెప్పారు తప్ప ప్రాజెక్టు పూర్తి చేయలేదు నారాయణపేట మక్తల్ కొడంగల్ ప్రాజెక్టు పూర్తి చేస్తుంటే అడుగడుగునా అడ్డుకోవాలని చూస్తున్నారు బి.ఆర్.ఎస్. నాయకులు ప్రాజెక్టు కోసం భూమి ఇచ్చిన వారి రెచ్చగొడుతున్నారు భూ సేకరణలో భాగంగా భూములు ఇచ్చిన వారికి మంత్రి దామోదర రాజనర్సింహ చొరవతో ఎకరానికి 14 లక్షలు ఉంటే 20 లక్షలు పెంచి ఇచ్చాం ఈ ప్రాంతం వెనుక బాటు మళ్ళీ వెనుకబాటుతనానికి గురి కాకుండా మళ్ళీ ఒక భూత్పూర్ కాకుండా 94% రైతులు స్వచ్ఛందంగా ఈ ప్రాజెక్టుకు భూమి ఇవ్వడం జరిగింది ఏదైనా శాఖకు మార్చిలో బడ్జెట్ కేటాయిస్తే మళ్ళీ మార్చిలోనే బడ్జెట్ పెంచుతారు నేను మధ్యలో పదవి బాధ్యతలు తీసుకున్న తరువాత గతంలో ఎన్నడూ లేని విధంగా దాదాపుగా 123 కోట్ల రూపాయలు ప్రభుత్వం కేటాయించడం జరిగింది ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తికి మత్స్య శాఖ కేటాయించడం దేశంలోనే ఇదే మొదటిసారి... గతంలో చేప పిల్లల పంపిణీలో అక్రమాలు జరిగాయి నేను బాధ్యతలు తీసుకున్న తరువాత మత్స్య శాఖను ప్రక్షాళన చేశాం అన్ని చెరువుల దగ్గర చేప గుర్తు వున్న బోర్డు ఏర్పాటు చేశాం...ఇందులో చేప రకం,ఎన్ని చేపలు వదిలాం,సంఘం అధ్యక్షుడు పేరు అందులో వివరాలు ఉంటాయి శుక్రవారం.ప్రారంభం చేసిన చేపల పంపిణీ ద్వారా 5 లక్షల కుటుంబాలకు ఉపాధి కలుగుతుంది మక్తల్ పట్టణంలో మినీ ట్యాంక్ బండ్ బ్యూటీఫికేషన్ పనులు దాదాపుగా 4 కోట్లతో ప్రారంభించాం..ఈ పనులు కూడ అడ్డుకోవడానికి బి.ఆర్.ఎస్ నాయకులు ప్రయత్నం చేశారు మంత్రి దామోదర రాజనర్సింహ వైరల్ ఫీవర్ తో బాధ పడుతున్నసరే మక్తల్ నియోజకవర్గానికి 2 ఆసుపత్రులు ఆత్మకూరు 22 కోట్లతో నిర్మాణం,మక్తల్ ప్రాంతంలో 42 కోట్లతో నిర్మాణం,2 డయాలసిస్ సెంటర్లు,5 అంబులెన్స్,అమరచింతా మండల కేంద్రంలో ఉన్న ఆసుపత్రికి 23 మంది వైద్య శాఖ స్టాఫ్ ను మంత్రి దామోదర రాజనర్సింహ కేటాయించారు మన ప్రాంతానికి నిధులు కేటాయించడంలో చొరవ చూపిస్తున్న దామోదర రాజనర్సింహ మనకి ఇన్చార్జి రావడం చాలా సంతోషం

## నాగారంలో కోణార్క్ ఎలక్ట్రానిక్స్ స్మార్ట్ ప్లాజా ఘనంగా ప్రారంభం

### మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే వివేక్ లు లాంఛనంగా ప్రారంభించారు









నివాస్ న్యూస్ / మేడ్చల్-మల్కాజిగిరి, నాగారం అక్టోబర్ 17: మేడ్చల్ నియోజకవర్గ ప్రజల షాపింగ్ అనుభవాన్ని మరింత ఉన్నతస్థాయికి తీసుకెళ్లే లక్ష్యంతో, నాగారం మున్సిపాలిటీ పరిధిలోని ప్రధాన రహదారిపై ఏర్పాటు చేసిన కోణార్క్ ఎలక్ట్రానిక్స్ స్మార్ట్ ప్లాజా శుక్రవారం అట్టహాసంగా ప్రారంభమైంది. సాంకేతికతను ప్రజలకు మరింత చేరువ చేయాలనే ఉద్దేశంతో ప్రారంభించిన ఈ స్మార్ట్ ప్లాజా ప్రారంభోత్సవానికి మేడ్చల్ రాజకీయ వర్గాల నుంచి విశేష స్పందన లభించింది. ముఖ్య అతిథులుగా మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి మరియు కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే వివేక్ హాజర్రై, రిబ్బన్ కట్ చేసి, జ్యోతి ప్రజ్వలనచేసి షోరూమ్‌ను లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం వారు షోరూమ్‌లో ఏర్పాటు చేసిన వివిధ అత్యాధునిక ఎలక్ట్రానిక్ పరికరాలను ఆసక్తిగా పరిశీలించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు మాట్లాడుతూ,

"నాగారం ప్రాంతంలో అత్యాధునిక ఎలక్ట్రానిక్స్ అందించాలనే సంకల్పంతో ఈ షోరూమ్‌ను ఏర్పాటు చేయడం అభినందనీయం. వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందిస్తూ, భవిష్యత్తులో మరిన్ని శాఖలు స్థాపించాలని కోరుకుంటున్నాం," అని అన్నారు. షోరూమ్ యజమానులు, యువ పారిశ్రామికవేత్తలు శ్రీకాంత్ గౌడ్, రాకేష్, రవీందర్ లను ఎమ్మెల్యేలు ప్రత్యేకంగా అభినందించారు. కోణార్క్ ఎలక్ట్రానిక్స్ స్మార్ట్ ప్లాజా ప్రారంభంతో, ఇకపై నాగారం పరిసర ప్రాంత ప్రజలు అత్యాధునిక ఎలక్ట్రానిక్ వస్తువుల కోసం దూరం వెళ్లాల్సిన అవసరం లేకుండా, అన్ని ఉత్పత్తులు ఒకే వేదికపై లభిస్తాయని షోరూమ్ యాజమాన్యం ప్రకటించింది.

## కార్పొరేట్ల కబంధ హస్తాల్లో వ్యవసాయం

పల్నాడు జిల్లా :నివాస్ న్యూస్ ప్రతినిధి కార్పొరేట్ల కబంధహస్తాల నుండి వ్యవసాయ రంగాన్ని కాపాడుకోవడానికి రైతులంతా ఐక్యంగా పోరాడాలని రైతుసంఘం రాష్ట్ర అధ్యక్షులు వి.కృష్ణయ్య పిలుపునిచ్చారు. సంఘం పల్నాడు జిల్లా కమిటీ సమావేశం నరసరావుపేటలోని సంఘ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు జి.బాలకృష్ణ అధ్యక్షతన శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా 'కార్పొరేట్ల కబంధహస్తాల్లో వ్యవసాయ రంగం' బుక్‌లెట్‌ను నాయకులు ఆవిష్కరించారు. అనంతరం కృష్ణయ్య మాట్లాడుతూ ప్రభుత్వాల విధానాల కారణంగా రైతులు సంక్షోభాల్లో కూరుకుపోతున్నారని, అప్పుల బాధ తట్టుకోలేక 4 లక్షల మంది రైతులు, కౌలురైతులు ఆత్మహత్యలకు పాల్పడ్డారని ఆందోళన వ్యక్తం చేశారు. రైతు సంక్షేమమే ధ్యేయమంటూ ఎన్నికలప్పుడు చెప్పిన వారు అనంతరం విస్మరిస్తున్నారని అన్నారు.

## ట్రంప్ వాణిజ్య సుంకాలతో దేశ ఆర్థిక వ్యవస్థపై పెనుప్రభావం

పల్నాడు జిల్లా : ట్రంప్ వాణిజ్య సుంకాలతో మనదేశ ఆర్థిక వ్యవస్థపై పెనుప్రభావం పడుతోందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు ఆందోళన వ్యక్తం చేశారు. 13 గంటల పని విధానంతో శ్రమదోపిడీకి మోడీ చట్టబద్ధత కల్పించారని విమర్శించారు. 'ట్రంప్ ఉగ్రవాద నిర్ణయాలు %-% భారతదేశంపై ప్రభావం' అనే అంశంపై పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేటలోని ఎస్ఎస్ఎన్ కళాశాల ఆడిటోరియంలో శుక్రవారం సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎస్ ఆంజనేయులు అధ్యక్షతన సదస్సు జరిగింది. ఈ సదస్సులో వి.శ్రీనివాసరావు మాట్లాడుతూ ట్రంప్ టారిఫ్ ఉగ్రవాదం బ్రహ్మరాక్షసిలా మనదేశాన్ని పట్టిపీడిస్తోందని, అమెరికాలో ఉన్న 45 లక్షల మంది భారతీయ విద్యార్థులు, ఉద్యోగుల భవిష్యత్తు అగమ్యగోచరంగా మారిందని తెలిపారు.

# శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించేదే సైన్స్ మండల విద్యాధికారి నిజాముద్దీన్



నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం.కృష్ణ మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ముడుమాలలో మండల విద్యాధికారి నిజాముద్దీన్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ నింగమ్మ,కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు గణేష్ సింగ్, కిశోర్ కుమార్,పీఆర్టియూ టియస్ నారాయణపేట జిల్లా అధ్యక్షులు వై జనార్ధన్ రెడ్డి సైన్స్ ల్యాబ్ ను ప్రారంభించారు ఈ సందర్భంగా వారు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ నిత్య జీవితంలో ఎదురయ్యే ప్రతి సమస్యకు సైన్స్ పరిష్కారం చూపుతుందని, ఎవరూ కూడా మూఢనమ్మకాలను విశ్వసించకుండా శాస్త్రీయ ఆలోచనా విధానాన్ని పెంపొందించుకోవాలన్నారు.అదేవిధంగా విద్యార్థులంతా సైన్స్ ల్యాబ్ ను వినియోగించుకుని భౌతిక శాస్త్రం, జీవశాస్త్రంకు సంబంధించిన అంశాలను ప్రయోగాత్మకంగా నేర్చుకోవాలని పేర్కొన్నారు. అనంతరం సైన్స్ కరదీపికలను ఆవిష్కరించి, అతిథులను.సన్మానించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు కుర్మన్న, శ్రీనివాస్, మాధవి,రమేష్, తిమ్మప్ప,మీనా కుమారి,గీత, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఈరన్న, దండు శేఖర్, ఉపాధ్యాయులు రాఘవేంద్ర,శివరాజ్,అజయ్,సలీం మరియు గ్రామ యువకులు వై కృష్ణయ్య,డి రాములు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# రేపటి బీసీ. జేఏసీ తల పెట్టిన తెలంగాణ రాష్ట్ర బంద్ కి ఎల్ జేఏసీ సంపూర్ణ మద్దతు బానోతు సునీల్ నాయక్



**హనుమకొండ జిల్లా అక్టోబర్ 17 న్యూస్**

రేపు తల పెట్టిన బీసీ. జేఏసీ యొక్క రాష్ట్ర బంద్ కి మద్దత్తు తెలుపుతూ మేము కూడా స్వచ్చంతం గా బంద్ లో పాల్గొంట మనీ సునీల్ నాయక్ ఎల్ జేఏసీ స్టేట్ మెంబర్ గా తెలుపు తున్నము .42% రిజర్వేషన్ కోసం జరిగే ప్రతి పోరాటం లో మేము భాగ స్వామి అవుతా మనీ ఈకా ముందు బీసీ జేఏసీ పిలుపు నిచ్చేన మేము ముందు వరస లో ఉండి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ , కోసం పోరాటాలు చేస్తామని చెప్పినారు. 42% రిజర్వేషన్ కోసం అన్ని పార్టీలు కలిసి రావాలని పిలుపునిచ్చారు. రాబోయే కాలంలో అందరూ ఏకంగా ఉండి రాజ్యాధి కారని సాధిస్తామనీ చెప్పినారు బానోతు సునీల్ నాయక్ ఈ కార్యక్రమంలో బంజారా బంధు మిత్ర అధ్యక్షుడు వి ఎన్. నాయక్, ప్రవీణ్ నాయక్, వెంకన్న నాయక్ తదితరులు పాల్గొన్నారు

# కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ పేదలకు వరం.మంత్రి వాకిటి శ్రీహరి.



నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం కృష్ణ మండల. కేంద్రంలో.కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి.ముఖ్యఅతిథిగా.పాల్గొన్న మంత్రి వాకిటి శ్రీహరి లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేసిన మంత్రి వాకిటి శ్రీహరి ఈ సందర్భంగా మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వానికి ఓటు వేస్తే కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కులు రావు ఓటు వేయొద్దని బిఆర్ఎస్ నాయకులు మభ్యపెట్టే ప్రయత్నం చేశారు గత ప్రభుత్వంలో దరఖాస్తు చేసుకున్నప్పటి నుండి 9నెలల తరువాత చెక్కులు వచ్చేవి ప్రతి పేదవాడి ఇంట్లో జరిగే శుభకార్యంలో ప్రభుత్వం భాగస్వామ్యం కావాలని అప్లై చేసుకున్న కొన్ని రోజులకే వారికి చెక్కులు ఇస్తున్నాం కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇప్పటి వరకు ఈ మండలంలో 7,8 సార్లు అవుతుంది చెక్కుల పంపిణీ చేయడం ఈ ప్రాంతం వ్యవసాయ ఆధారిత ప్రాంతం ఇక్కడ పండించిన పంటను పక్క రాష్ట్రాలకు అమ్ముకునే పరిస్థితి గత ప్రభుత్వ హయంలో ఉండేది గత ప్రభుత్వ హయంలో వరి వేస్తే ఊరి అన్నారు కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వరి వేస్తే సిరి అన్నాం కాంగ్రెస్ పార్టీ అధికారంలో వచ్చిన తరువాత గిట్టుబాటు ధర ఇచ్చి పండించిన ప్రతిగింజ ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది ప్రతి క్వింటాకు 500 రూపాయలు బోనస్ ఇస్తున్నాం మీరు కోరుకుంటే ఇక్కడే గుడబల్లూరులో ఐకేపీ సెంటర్ ఏర్పాటు చేస్తాను వచ్చే 3 ఏళ్లలో కృష్ణా మండలంలోని ప్రతి గ్రామానికి బీటి రోడ్డు వేస్తాం మన పిల్లలకు మంచి భోజనం అందించాలని సంక్షేమ వసతి గృహాల విద్యార్థులకు డైట్,కాస్మొటిక్ చార్జెస్ పెంచాం గతంలో ఎప్పుడో ఒకసారి పండుగకి సన్నబియ్యం తినే వారు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి పేదవాడు రోజూ సన్నబియ్యం తినాలని రేషన్ ద్వారా సన్న బియ్యం ఇస్తున్నాం మహిళా సాధికారిత కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుంది సంపాదన మహిళల చేతిలో ఉంటే ఇల్లు చక్కపెడుతారు..ఇల్లు చక్కగా ఉంటే రాష్ట్రం మెరుగుపడుతుంది ఇంట్లో పిల్లలను అందరిని చదివించాలి చదువు ఒక్కటే మన విజయానికి బాటలు వేస్తుంది చదువుకుంటే అంబేద్కర్ మనకు ఇచ్చిన ఓటు అనే ఆయుధాన్ని సక్రమంగా ఉపయోగిస్తాం లేకపోతే ఓటు వేయడానికి ప్రభావితం చేస్తారు.

# తిరువూరులో అర్ధరాత్రి అక్రమ మట్టి తోలకాలు -స్విచ్ ఆఫ్ లో ఉన్న మండల రెవెన్యూ అధికారి ఫోన్




**నివాస్ న్యూస్:అక్టోబర్,18 తిరువూరు ప్రతినిధి మెహర్ బాబా**

ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న మట్టి మాఫియా! రేషన్ మాఫియా తో ఇసుక మాఫియా తో మట్టి మాఫియా తో ప్రాణ త్రెట్టు ఉన్న! తెగించి ఆధారాలతో సహా రెవెన్యూ-పోలీస్ అధికారులకు ఇన్ఫర్మేషన్ తెలిపిన డెమోక్రసీ ప్రతినిధి మెహర్ బాబా! తిరువూరులో మట్టి మాఫియాకు రేషన్ మాఫియా కు-ఇసుక మాఫియా కు-సహకరిస్తున్న రెవెన్యూ-పోలీస్-డిపార్ట్మెంట్! డిపార్ట్మెంట్ లో ఉన్న అధికారులంతా ఫోన్ లు స్విచ్ ఆఫ్ కొని మరికొందరు స్పందించక పోవడం వెనుక ఉన్న కారణం ఏమిటి? పర్సనల్ ఫోన్ కు ఫోన్ చేస్తే స్పందించని డిప్యూటీ తాసిల్దార్! వీఆర్వోలు! ఆ సమయంలో ఫోన్ కాల్ లో స్పందించని రెవెన్యూ డివిజనల్ అధికారి! మరల 7- గంటలకు కూడా రెవెన్యూ డివిజనల్ అధికారికి ఇన్ఫర్మేషన్ చెప్పటానికి ఫోన్ చేస్తే స్పందించని అధికారి!

తిరువూరు మండల రెవెన్యూలో ఏ ఒక్క అధికారి కూడా స్పందించని వైనం!

తిరువూరు సబ్ ఇన్స్పెక్టర్ ఫోను కూడా పనిచేయని పరిస్థితుల్లో! చివరకి ఏం చేయాలో తెలియని పరిస్థితిలో 100.కు ఫోన్ చేసిన డెమోక్రసీ ప్రతినిధి!

అయినా పోలీసు వారు వచ్చి

వరగబెట్టింది ఏమీ లేక చేతులెత్తేసిన పోలీస్!

రాత్రి 12:30 దగ్గరనుంచి తెల్లవారి 7,గంటల వరకు సైట్ మీదే నిలబడి ఉన్న మట్టి టిప్పర్లు కుప్పలు సదును చేసిన జెసిపి! అసలు ఈ మట్టి ఎక్కడది ఎక్కడ నుంచి తోలుతున్నారు ! ఈ మట్టి ఈ మట్టికి పర్మిషన్ లో ఉన్నాయా ! 17/10/2025 - తేదీ రాత్రి 12:30 నుండి ఉదయం 7,గంటల వరకు నేను ఏ.ఏ అధికారులకు ఫోన్ చేశాను! ఆ రాత్రి తిరువూరు రెవెన్యూ లో ఉన్న అధికారులు పోలీసు అధికారులు స్పందించడం కారణాలు తెలపాలి! లేదంటే తిరువూరు డివిజన్లో ఉన్న రెవెన్యూ- పోలీస్ అధికారుల నిర్లక్ష్యాన్ని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీ షా మరియు రెవెన్యూ శాఖ మంత్రి దృష్టికి తీసుకు వెళతాను!

డెమోక్రసీ దినపత్రిక జర్నలిస్ట్ మెహర్ బాబా!

మట్టి మాఫియా కు సహకరించిన రెవెన్యూ మరియు పోలీస్ అధికారుల నిర్లక్ష్య వైఖరి పై మరో సంచికలో

# గిరిజన సంక్షేమ శాఖ ఇంజనీరింగ్ విభాగ సమీక్ష సమావేశం



**నివాస్ న్యూస్ హైదరాబాద్**

గిరిజన సంక్షేమ శాఖ ఇంజనీరింగ్ విభాగ సమీక్ష సమావేశం నూతన చీఫ్ ఇంజనీర్ మాలోత్ బాలు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని పలు కోయగూడాలు, గిరిజన తండాలలో రోడ్లు, పాఠశాల భవనాల అభివృద్ధి కోసం ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. పెండింగ్‌లో ఉన్న పనులను వేగంగా పూర్తి చేయాలని 33 జిల్లాల ఇంజనీర్లకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సమీక్షా సమావేశంలో హైదరాబాద్ సూపరింటెంటింగ్ ఇంజనీర్ హేమలత, వరంగల్ ఎస్ఈ ఆర్.డి. ఫణి కుమారి, ఈ.ఈ లు మధుకర్, తానుజీ,ప్రవీణ్, వీరబాద్రం, డి.ఈలు రాజు, హరీష్, బాపనయ్య తదితరులు పాల్గొన్నారు. సమీక్ష అనంతరం సూపరింటెంటింగ్ ఇంజనీర్ హేమలత, చీఫ్ ఇంజనీర్ మాలోత్ బాలు లను భద్రాచలం ఇ.ఈ మధుకర్, డి.ఈలు రాజు, హరీష్, బాపనయ్య ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.

# అమరావతి : హైకోర్టు న్యాయమూర్తిగా నేడు జస్టిస్ దోనాడి రమేశ్ ప్రమాణస్వీకారం.



జస్టిస్ దొనాడి రమేశ్

**అమరావతి నివాస్ న్యూస్ అక్టోబర్ 17**

జస్టిస్ దోనాడి రమేశ్‌తో ప్రమాణం చేయించనున్న హైకోర్టు సీజే జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్. అలహాబాద్ హైకోర్టు నుంచి బదిలీపై వచ్చిన జస్టిస్ దోనాడి రమేశ్. హైకోర్టులో ఉదయం 10.15 గంటలకు ప్రమాణస్వీకార కార్యక్రమం.

# విద్యార్థులకు క్రీడ రంగంలో పూర్తి సహకారం అందిస్తాము.

## రాష్ట్ర ఉపఅధ్యక్షులు పి ఈ టి గోపాలం





నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం.తెలంగాణ రాష్ట్ర షూటింగ్ బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సిహెచ్ ఐలయ్య ఆధ్వర్యంలో, సెప్టెంబర్ 22 నుండి 24 వరకు మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు లో జరిగిన 44వ, జూనియర్ రాష్ట్ర స్థాయి షూటింగ్ బాల్ పోటీలలో రాష్ట్రంలోని 32 జిల్లాలు పాల్గొనగా, నారాయణపేట జిల్లా బాలుర జట్టు సి. గ్రూపులో రన్నర్ గా నిలవడానికి ,మక్తల్ సాయి జ్యోతి ఉన్నత పాఠశాల బాలురు యు. మల్లేష్, డి. రమేష్ జట్టులో పాల్గొని, క్రీడా నైపుణ్యతను ప్రదర్శించి జిల్లా జట్టు గెలవడానికి కృషి చేసినారు. సాయి జ్యోతి ఉన్నత పాఠశాల క్రీడాకారులకు ఈ నెల 17న రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి.గోపాలం ,పాఠశాల వైస్ ప్రిన్సిపల్ గోపాల్ రెడ్డి, పి ఈ టి అనిత సర్టిఫికెట్స్ ,మెడల్స్ అందజేసి ఘనంగా సన్మానించి, అభినందించారు. గోపాల్ రెడ్డి మాట్లాడుతూ మా విద్యార్థులకు క్రీడారంగంలో పూర్తి సహకారం అందిస్తామని, క్రీడల వలన మానసిక ఉల్లాసము సంపూర్ణ ఆరోగ్యము కలుగుతాయని ఆయన తెలిపారు. రాష్ట్రస్థాయి క్రీడల్లో ప్రశంసా పత్రాలు పొందిన విద్యార్థులను అందుకు కృషి చేసిన పిఈటి అనితను రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి.గోపాలం, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సత్య ఆంజనేయులు, ఎస్ .రమేష్ కుమార్ ,పాఠశాల హెచ్ఎం వెంకటయ్య, చైర్మన్ నర్సింలు, వైస్ ప్రిన్సిపల్ గోపాల్ రెడ్డి ఉపాధ్యాయ బృందము, విద్యార్థులు అభినందించారు.

# కీసర పోలీస్ స్టేషన్ పరిధిలోని రాంపల్లి గ్రామంలో హనుమాన్ విగ్రహం ధ్వంసం, ఉద్రిక్తత









నివాస్ న్యూస్ / మేడ్చల్ జిల్లా నాగారం అక్టోబర్ 17 రాంపల్లి (కీసర): మేడ్చల్ జిల్లా, కీసర పోలీస్ స్టేషన్ పరిధిలోని రాంపల్లి గ్రామంలో పురాతన హనుమాన్ విగ్రహం ధ్వంసం కావడం స్థానికంగా తీవ్ర ఆగ్రహాన్ని, ఉద్రిక్తతను రాజేసింది. గ్రామంలోని రామాలయం వద్ద ఉన్న ఈ విగ్రహాన్ని గుర్తు తెలియని దుండగులు ధ్వంసం చేసిన ఘటన గురువారం తెల్లవారుజామున వెలుగులోకి వచ్చింది. సమాచారం అందిన వెంటనే కీసర పోలీసులు హుటాహుటిన ఘటన స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. చుట్టుపక్కల ఉన్న సీసీ కెమెరా ఫుటేజీలను పరిశీలిస్తున్నామని పోలీసులు తెలిపారు. అయితే, దేవాలయం సమీపంలోని సీసీ కెమెరాలు పనిచేయడం లేదని పోలీసులు చెప్పడంతో గ్రామస్థులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.

ఉద్దేశపూర్వక ధ్వంసమే: గ్రామస్థులు

గ్రామస్థులు ఈ ఘటనపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. "ఇది మా గ్రామంలోని అత్యంత పురాతన హనుమాన్ విగ్రహం. కొందరు చెబుతున్నట్లుగా మట్టి విగ్రహం గాలికి విరిగిపోవడం అనేది నిరాధారమైనది. ఇది ఉద్దేశపూర్వకంగా చేసిన ధ్వంసమే" అని వారు స్పష్టం చేశారు. పోలీసులు సమగ్ర విచారణ జరిపి, దోషులను తక్షణమే గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

దోషులపై కఠిన చర్యలు తప్పవు: రామచందర్ రావు

ఈ ఘటనపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు స్పందించారు. వెంటనే రాంపల్లి చేరుకుని ధ్వంసమైన విగ్రహాన్ని పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, "ఇది అత్యంత దారుణమైన ఘటన. నిందితులు ఎవరైనా సరే వారిపై కఠిన చర్యలు తప్పనిసరి" అని హెచ్చరించారు.

ఏసీపీకి వినతిపత్రం సమర్పణ

ఈ ఘటనను నిరసిస్తూ గ్రామస్థులు, యువజన సంఘాలు, వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు పెద్ద ఎత్తున నిరసన ప్రదర్శన నిర్వహించారు. అనంతరం వారు ఏసీపీ వెంకట్ రెడ్డికి వినతిపత్రం సమర్పించారు. హనుమాన్ విగ్రహం ధ్వంసం చేసిన వారిని త్వరగా పట్టుకొని శిక్షించాలని వారు ఏసీపీని కోరారు.

# అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీస్ శ్రీమతి రాధిక గుప్తా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జవహర్ నగర్ పాఠశాల సందర్శన.....






నివాస్ న్యూస్ / మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అక్టోబర్ 17 ఈరోజు మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీస్ శ్రీమతి రాధిక గుప్త ఐఏఎస్ జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీమద్ విజయ్ కుమారి మరియు స్థానిక మున్సిపల్ కమిషనర్ గార్లతో కలిసి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జవహర్ నగర్ మరియు బాలాజీ నగర్ పాఠశాలలను సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల యొక్క మౌలిక వసతులను విద్యార్థుల యొక్క అభ్యసన సామర్థ్యాలను పరిశీలించడం జరిగింది. ఈ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య అత్యధికంగా ఉండడం వలన విద్యార్థులకు కావలసిన అదనపు టాయిలెట్స్ కానీ కాంపౌండ్ వాల్ కిచెన్ షెడ్ డైనింగ్ హాల్ మొదలకు అంశాలకు సంబంధించిన అవసరాలను గుర్తించి వాటికి సంబంధించిన ఎస్టిమేషన్స్ ను తయారు చేసి ఆ పనులను త్వరలో పూర్తి చేసే విధంగా అధికారులను ఆదేశించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాలలో ఉన్న వివిధ ల్యాబ్ లను ఏ ఆర్ వీర్ ల్యాబ్ కూడా పరిశీలించడం జరిగింది.


# అదానీ సేవలో తరిస్తున్న మోడీ సర్కార్




**నివాస్ న్యూస్ ప్రతినిధి**

న్యూఢిల్లీ : భారత్‌కు చెందిన బడా వ్యాపారవేత్త అదానీ సేవలో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పరితపిస్తోంది. ఆయనకు కష్టం వస్తే ఆదుకునేందుకు ముందుండే కేంద్ర ప్రభుత్వం.. మరోసారి దానిని నిరూపించింది. జార?ండ్‌లోని గొడ్డా థర్మల్ పవర్ ప్లాంట్‌ను ఇండియన్ నేషనల్ ఎలక్ట్రిసిటీ గ్రిడ్‌కు అనుసంధానించేందుకు లైన్ క్లియర్ చేసింది. ఇందుకు అదానీ పవర్ లిమిటెడ్ (ఎపిఎల్)కు అనుమతినిచ్చింది. అంతర్జాతీయ ఒప్పందం ప్రకారం ఇప్పటివరకు ఈ ప్లాంట్ నుంచి ఉత్పత్తి అయ్యే విద్యుత్ మొత్తం బంగ్లాదేశ్‌కు సరఫరా అయ్యేది. ఇప్పుడు దీనిని భారత గ్రిడ్‌కు అనుసంధానిస్తూ మోడీ సర్కార్ గ్రీన్ సిగల్ ఇవ్వటం గమనార్హం. తాజా నిర్ణయంతో ఏపీఎల్ ఇప్పుడు గొడ్డా ప్లాంట్‌ను భారతదేశ ఇంటర్–స్టేట్ ట్రాన్స్‌మిషన్ సిస్టమ్ (ఐఎస్‌టిఎస్)కు అనుసంధానించే కొత్త ట్రాన్స్‌మిషన్ లైన్ (పవర్‌లైన్)ను వేస్తుంది. ఇది రాష్ట్రాల మధ్య విద్యుత్‌ను తరలించే హై–వోల్టేజ్ జాతీయ గ్రిడ్. ఇది ఇప్పటికే ఉన్న కహల్గావ్ ఏ– మైథాన్ బి 400 కెవి లైన్‌కు లైన్–ఇన్–లైన్–అవుట్ (ఎల్ఐఎల్ఓ) కనెక్షన్‌ను ఉపయోగించి చేయబడుతుంది. ఈ ట్రాన్స్‌మిషన్ లైన్ గొడ్డా జిల్లాలోని 56 గ్రామాల గుండా వెళ్లనున్నది.

# విజయవాడలో భారీగా స్టెరాయిడ్స్ స్వాధీనం



**విజయవాడ నివాస్ న్యూస్ అక్టోబర్ 17**

ఇప్ప టి కి ఫిట్నెస్ సెంటర్‌లో స్టెరాయిడ్స్ తో పట్టుబడ్డ రసూల్ జిమ్ కి వచ్చే యువతకు స్టెరాయిడ్స్ సప్లై చేస్తున్నట్లు గుర్తింపు సంయుక్తంగా దాడులు చేసి స్టెరాయిడ్స్ స్వాధీనం చేసుకున్న ఈగల్, టాస్క్‌ఫోర్స్ బృందాలు నగరంలోని పలు జిమ్ లకు రసూల్ స్టెరాయిడ్స్ సప్లై చేస్తున్నట్లు గుర్తింపు సమీర్ అనే హెల్త్ సప్లిమెంట్స్ అమ్మే వ్యక్తితో కలిసి స్టెరాయిడ్స్ అమ్ముతున్నట్లు గుర్తింపు పరారీలో ఉన్న సమీర్ స్నేహితుడు సునీల్ కోసం గాలిస్తున్న పటమట పోలీసులు సునీల్, రసూల్ కలిసి స్టెరాయిడ్స్ అమ్మకాలు చేస్తున్నట్లు గుర్తించిన ఈగల్, టాస్క్‌ఫోర్స్ పోలీసులు.

# విజయవాడ : వైసీపీ ఎంపీ మిథున్‌రెడ్డి విదేశీ పర్యటనకు షరతులతో కూడిన అనుమతి ఇచ్చిన ఏసీబీ కోర్టు.



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ అక్టోబర్ 17**

ఈ నెల 23 నుంచి నవంబర్ 4 వరకు ఎంపీ మిథున్‌రెడ్డి విదేశీ పర్యటనకు అనుమతి. రూ.50 వేల చొప్పున రెండు పూచీకత్తులు సమర్పించాలని కోర్టు ఆదేశం. విదేశీ పర్యటన తర్వాత పాస్‌పోర్టు కోర్టుకు అప్పగించాలని మిథున్‌రెడ్డికి కోర్టు ఆదేశం. విదేశాల్లో ఎక్కడికి వెళ్తారో.. ఎక్కడ ఉంటారో వివరాలు ఇవ్వాలన్న కోర్టు. ఏపీ మద్యం కేసులో ఏ4గా ఉన్న వైసీపీ ఎంపీ మిథున్‌రెడ్డి.

# ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కౌలు రైతులకు కార్మిక రైతు' అని కూడా అంటారు ప్రత్యేక గుర్తింపు కార్డు




**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ అక్టోబర్ 17**

జారీ చేసే కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఈ ప్రత్యేక ఐడిని జారీ చేయడం వెనుక ప్రధాన ఉద్దేశ్యం, కౌలు రైతులు పంట రుణాలు, బీమా మరియు వడ్డీ లేని రుణాలు వంటి వివిధ ప్రభుత్వ పథకాలు మరియు ఆర్థిక సహాయాలను పొందే విషయంలో ఎదుర్కొంటున్న తీవ్ర ఇబ్బందులను తొలగించడమే. ఈ గుర్తింపు కార్డు కౌలుదారులకు వ్యవసాయ సాగు రుజువుగా పనిచేస్తుంది, దీని ద్వారా వారు ప్రభుత్వం అందించే రైతు భరోసా వంటి సంక్షేమ కార్యక్రమాలతో సహా అన్ని ప్రయోజనాలను పొందేలా చూడవచ్చని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.

# హైదరాబాద్ కొత్త కొత్త అబద్ధాలతో మోసాలు చేస్తున్న సైబర్ నేరగాళ్లు



**హైదర్ బాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 17**

వృద్ధురాలిని మోసం చేసి రూ.35.23 లక్షలు కాజేసిన సైబర్ ముఠా.. లండన్‌లో ఉన్న కుమారుడికి ప్రమాదం జరిగిందని తల్లిని మోసం చేసిన సైబర్ ముఠా. హైదరాబాద్‌కు చెందిన 61 ఏళ్ల మహిళకు వాట్సాప్ కాల్ చేసిన స్టీవ్ అనే వ్యక్తి.. లండన్ ఎయిర్‌పోర్టులో ఆమె కుమారుడికి ప్రమాదం జరిగిందని చెప్పిన స్టీవ్ అనే వ్యక్తి. ఐడెంటిటీ లేకపోవడంతో ఆస్పత్రిలో చేర్చుకోవట్లేదని చెప్పిన దుండగుడు.. తన కుమారుడికి చికిత్స చేయించాలని స్టీవ్‌కు విజ్ఞప్తి చేసిన వృద్ధురాలు. చికిత్స పేరిట వృద్ధ మహిళ నుంచి రూ.35.23 లక్షలు వసూలు చేసిన దుండగుడు.. కుమారుడి ఫోటో, వీడియో చూపించాలని స్టీవ్‌ను అడిగిన బాధితురాలు. దుండగుడు నిరాకరించడంతో.. కుమారుడికి నేరుగా ఫోన్ చేసిన బాధితురాలు. తాను క్షేమంగా ఉన్నానని హైదరాబాద్‌లోని తల్లికి చెప్పిన కుమారుడు.. మోసపోయినట్లు గ్రహించి పోలీసులకు ఫిర్యాదు చేసిన బాధితురాలు.

# ఈ రోజు అంతర్జాతీయ పేదరిక నిర్మూలన దినం.




**హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 17**

పేదరిక నిర్మూలన అంటే కేవలం ఆర్థిక సాయం చేయడం కాదు... వారి ఆత్మగౌరవాన్ని కాపాడటం, ఎదగడానికి అవకాశాలను కల్పించడం, అందరితో సమానంగా ముందుకు నడిపించడం. స్వర్ణాంధ్ర విజన్ 2047 లోని ప్రధాన లక్ష్యం పేదరిక నిర్మూలన. ఆ లక్ష్యాన్ని చేరుకునేందుకు కూటమి ప్రభుత్వం మొదటి రోజు నుంచి పనిచేస్తోంది. 16 నెలల్లో 1 లక్ష కోట్ల రూపాయలకు మించిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాం. దేశంలో ఎక్కడా లేనటువంటి విధంగా నెలనెలా రూ.2,758 కోట్లతో 'ఎన్టీఆర్ భరోసా పింఛన్లు' అందిస్తున్నాం. రాష్ట్ర వ్యాప్తంగా 207 'అన్న క్యాంటీన్లు' పునఃప్రారంభించి 5 రూపాయలకే పేదల ఆకలి తీరుస్తున్నాం. 'దీపం 2.0' పథకంతో పేదింటి మహిళలకు ఏడాదికి 3 ఉచిత వంట గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నాం. పేదింటి పిల్లలు చదువుకుని వృద్ధిలోకి రావాలన్న లక్ష్యంతో ఇంట్లో ఎంత మంది చదువుతుంటే అంతమందికి 'తల్లికి వందనం' కింద ఏడాదికి రూ.15 వేలు చొప్పున ఆర్థిక సాయం చేస్తున్నాం. 'స్త్రీ శక్తి' పథకం ద్వారా ప్రతి మహిళకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాం. రైతులకు 'అన్నదాత సుఖీభవ' పథకం కింద మొదటి విడతగా రూ.7,000లు జమ చేసాం.

'మత్స్యకారుల సేవలో' పథకం కింద రూ.246 కోట్లు, ఆటో డ్రైవర్ సేవలో కార్యక్రమం కింద రూ.435 కోట్లు ఇచ్చాం. ఇలా సంక్షేమ పథకాలు ఇస్తూనే పేదల జీవితాల్లో వెలుగులు నింపేందుకు ఎంచుకున్న మార్గమే 'పి–4 జీరో పావర్టీ' కార్యక్రమం. అంతర్జాతీయ పేదరిక నిర్మూలన దినం సందర్భంగా ఈ లక్ష్యానికి మనందరం పునరంకితమవుదాం అని పిలుపునిస్తూ.... పి–4 కార్యక్రమంలో భాగస్వాములవ్వాలని ప్రతి ఒక్కరినీ కోరుతున్నాను.– ఏపీ ముఖ్యమంత్రి

# జూబ్లీహిల్స్ ఓటర్లుగా స్టార్ హీరోయిన్లు ఫేక్ ప్రచారంపై ఈసీ సీరియస్



420 WKH4450729
Name : RAKUL PREET SINGH
Fathers Name : KULWINDER SINGH
House Number : 8-2-120/110/4
Age : 35 Gender : Female

143 WKH4450946
Name : SAMANTHA RUTH PRABHU
Fathers Name : JOSEPH PRABHU
House Number : 8-2-120/110/4
Age : 38 Gender : Female

246 WKH4450729
Name : TAMANNAAH BHATIA
Fathers Name : SANTOSH BHATIA
House Number : 8-2-120/110/4
Age : 35 Gender : Female

**హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 17**

టాలీవుడ్ హీరోయిన్లు రకుల్ ప్రీత్ సింగ్, సమంత, తమన్నా జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఓటర్లుగా ఉన్నట్లు సోషల్ మీడియాలో ప్రచారం ఈసీ ప్రతిష్ఠ దిగ జార్చేలా ప్రచారం చేయడంపై పోలీసులకు ఫిర్యాదు అటు.. టాలీవుడ్ హీరోయిన్ల పేరుతో ఓటర్ స్లిప్పుల అంశంపై విచారణ చేపట్టిన హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారులు.

# రేపటి బిసి. జేసీ తల పెట్టిన తెలంగాణ రాష్ట్ర బంద్ కి లంబాడ లైవ్ ఐక్యవేదిక తరుపున సంపూర్ణ మద్దతు.

లంబాడా లైవ్ ఐక్యవేదిక ఉమ్మడి జిల్లా అధ్యక్షులు లావుడియా పల్లవి రాజు నాయక్





**హనుమకొండ జిల్లా అక్టోబర్ 17 న్యూస్**

రేపు తల పెట్టిన బి సి. జె ఏ సి యొక్క రాష్ట్ర బంద్ కి సంపూర్ణ మద్దత్తు తెలుపుతూ మేము కూడా స్వచ్చందంగా బంద్ లో పాల్గొంటమనీ బీసీ ల యొక్క 42% రిజర్వేషన్ సాదించటం కోసం జరిగే ప్రతి పోరాటం లో మేము భాగస్వామి అవుతామనీ ఈకాముందు బి సి. జె ఎ సి ఏ పిలుపు నిచ్చిన మేము ముందు వరస లో ఉండి ఎస్టీ/ఎసి/బిసి/మైనార్టీ ల కోసం మేలు జరిగే పోరాటాలు చేస్తామని చెప్పినారు, బిసిలకు 42% రిజర్వేషన్ సాదించటం కోసం అన్ని పార్టీలు కలిసి రావాలని లంబాడ లైవ్ అయితే వేదిక ఉమ్మడి జిల్లా అధ్యక్షులు లావుడియా పల్లవి రాజు నాయక్ అజ్మీర వెంకటేష్, భూక్య మోహన్ నాయక్, కరంతోట్ తిరుపతి, పిలుపునిచ్చారు. రాబోయే కాలంలో అందరూ ఏకంగా ఉండి రాజ్యందికారం సాధిస్తామనీ లంబాడ లైవ్ ఐక్యవేదిక ఉమ్మడి జిల్లా అధ్యక్షులు లావుడియా పల్లవి రాజు నాయక్, వెంకటేష్ ,మోహన్, తిరుపతి, తెలిపారు

# వెంకటాపురం అరణ్యంలో టేకి దొంగల వల

## రేంజ్ సిబ్బందికి పెద్ద విజయం!






(నివాస్ న్యూస్ రిపోర్ట్ – వెంకటాపురం, ములుగు జిల్లా) తెలంగాణ రాష్ట్రం ములుగు జిల్లా వెంకటాపురం మండల పరిధిలో టేకి దొంగలపై అరణ్యశాఖ పెద్ద ఆపరేషన్ చేపట్టింది. చత్తీస్‌గఢ్ రాష్ట్ర సరిహద్దులోని కొత్తూరు రేంజ్ ప్రాంతం నుంచి టేకి కలపను అక్రమంగా తరలిస్తున్న దొంగల బృందాన్ని వెంకటాపురం రేంజ్ అధికారులు వలవేసి పట్టుకున్నారు. సమాచారం అందుకున్న వెంటనే వెంకటాపురం రేంజ్ ఆఫీసర్ వంశీ ఆధ్వర్యంలో సుమారు 15 మంది బీట్ అధికారులతో కూడిన బృందం రాత్రి పన్నెండు గంటల నుండి ఉదయం మూడు గంటల వరకు ముమ్మరంగా గమనిస్తూ, చివరకు ట్రాక్టర్ ద్వారా తరలిస్తున్న టేకి కలపను పట్టుకున్నారు. పట్టుబడిన టేకి కలప విలువ సుమారు ?4 లక్షలుగా అంచనా. అయితే ట్రాక్టర్‌కు నంబర్ ప్లేట్ లేకపోవడం అధికారులు ఆశ్చర్యానికి గురయ్యారు. డ్రైవర్ మరియు మిగతా వ్యక్తులు చీకటిలో తప్పించుకున్నారు. ఈ ఘటనపై రేంజ్ అధికారులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. కలప ఎక్కడి నుంచి తెచ్చారు, ఎవరికి తరలిస్తున్నారు

అనే అంశాలపై పరిశోధన కొనసాగుతోంది. "అరణ్యాన్ని కాపాడటం అంటే ప్రకృతిని కాపాడినట్టే ం దొంగల దందాకు చెక్ పెట్టిన అరణ్య సింహాలు!" – శ్రీ శ్రీ దేవదాసు మాటల్లో చెప్పాలంటే, ఇది కేవలం పట్టివేత కాదు, ప్రకృతి పరిరక్షణ యజ్ఞం.

# పాల్వంచ జోనల్ స్థాయి గిరిజన క్రీడలు ప్రారంభం

## క్రీడలు మానసిక ఉల్లాసాన్నిస్తాయి





**నివాస్ న్యూస్ పాల్వంచ రూరల్**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచలో గిరిజన విద్యాశాఖ ఆధ్వర్యంలో జోనల్ స్థాయి గిరిజన క్రీడలు శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఐటిడిఏ భద్రాచలం ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఐఏఎస్ ఆదేశాల మేరకు మోడల్ స్పోర్ట్స్ స్కూల్ కిన్నెరసాని వేదికగా ఈ క్రీడలను ప్రారంభించారు. కార్యక్రమాన్ని ఐటిడిఏ ఏసీఎంఓ కీసరి రమేష్,స్పోర్ట్స్ ఆఫీసర్ బొల్లి గోపాలరావు,ఏటిడిఓ చంద్రమోహన్ కలిసి ప్రారంభించారు. ఈ క్రీడల్లో కిన్నెరసాని, రేగళ్ల తండా, సర్వారం, పాల్వంచ ఆశ్రమ పాఠశాలల బాలురు పాల్గొన్నారు. కబడ్డీ,ఖోఖో,అథ్లెటిక్స్, క్యారమ్స్, చెస్, వాలీబాల్ వంటి విభాగాల్లో మొత్తం 210 మంది క్రీడాకారులు తమ ప్రతిభను ప్రదర్శించారు. క్రీడలు మానసిక ఉల్లాసాన్నిచ్చి, క్రీడా స్ఫూర్తిని పెంపొందిస్తాయని వక్తలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్పోర్ట్స్ స్కూల్ కిన్నెరసాని ఉపాధ్యాయని ఉపాధ్యాయులు సహకారం అందించారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్. చందు, పి.డి. బాల సుబ్రమణ్యం, నగేష్, నర్సయ్య,గోపాలరావు, సైదులు, రాంబాబు,అంజయ్య తదితరులు పాల్గొన్నారు. శుక్రవారం బాలుర క్రీడలు ముగిశాయి. శనివారం (18.10.2025)న బాలికల క్రీడలు ప్రారంభమవుతాయని నిర్వాహకులు తెలిపారు.

# శ్రీవారి లడ్డూ ప్రసాదాల ధరలను పెంచుతున్నట్లు వస్తున్న వార్తలు పూర్తిగా అవాస్తం - టిటిడి చైర్మెన్ శ్రీ బీఆర్ నాయుడు




**తిరుమల నివాస్ న్యూస్ అక్టోబర్ 17**

శ్రీవారి లడ్డూ ప్రసాదాల ధరలను పెంచుతున్నట్లు కొందరు అవాస్తవ సమాచారాన్ని ప్రచారం చేయడం సరికాదని టిటిడి చైర్మెన్ శ్రీ బీఆర్ నాయుడు తెలిపారు. తిరుమల తిరుపతి దేవస్థానముల ప్రతిష్టను, రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టను దెబ్బతీయాలనే ఉద్దేశ్యంతో ఇలాంటి చౌకబారు వార్తలను ప్రచారం చేయడం తగదన్నారు. ఇలాంటి వార్తలు పూర్తి అబద్ధమైనవని, ఆధారాలు లేని వార్తలని ఆయన ఖండించారు. ఉద్దేశ్యపూర్వకంగా తప్పుడు వార్తలను ప్రచారం చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. టిటిడి లడ్డూ ప్రసాదాల ధరలను పెంచే ఆలోచనేలేదని ఆయన స్పష్టం చేశారు. టిటిడి ప్రధాన ప్రజా సంబంధాల అధికారిచే విడుదల చేయబడినది.

# బీహార్ తొలి దశ నామినేషన్లకు ముగిసిన గడువు



హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 17

బీహార్ తొలిదశ నామినేషన్లకు ముగిసిన గడువు.. 121 అసెంబ్లీ స్థానాలకు పూర్తయిన నామినేషన్లు.. రేపు నామినేషన్ల పరిశీలన.. 20న నామినేషన్ల విత్‌డ్రా.. నవంబర్ 6న తొలి విడత పోలింగ్

# నల్లచెరువు ప్రభుత్వ పాఠశాల నందు అదృష్టమైన ముగ్గురు బాలికలు




శ్రీ సత్యసాయి జిల్లా నివాస్ న్యూస్ అక్టోబర్ 17

నల్లచెరువు ప్రభుత్వ పాఠశాల నుందు అదృశ్యమైన ముగ్గురు బాలికలను పోలిసులు పట్టుకున్నారు. రోజు మాదిరిగానే మంగళవారం ఉదయం ఇంటి నుంచి పాఠశాలకు వెళ్లిన విద్యార్థినులు సాయంత్రం పాఠశాల ముగియగానే ఇంటికి వెళ్లకుండా అదృశ్యమయ్యారు. తమ పిల్లలు ఎంత సేపటికి రాకపోవడంతో బంధువులు,స్నేహితుల ఇళ్లలో ఆరా తీయగా బాలికల ఆచూకీ లభించకపోవడంతో తల్లిదండ్రులు బుధవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న ఎస్సై మక్బుల్ బాషా సిబ్బందితో కలిసి దర్యాప్తు చేపట్టారు. బాలికలు తనకల్లు నుండి ఆర్టీసీ బస్సులో మొలకలచెరువుకు వెళ్లి అక్కడ తన మిత్రులతో కలిసి అనంతపురం వెళ్లినట్లు గుర్తించారు. వెంటనే అక్కడికి వెళ్లి బాలికలను పట్టుకొని వారి తల్లిదండ్రులకు అప్పగించారు. తప్పిపోయిన ఏడు గంటల్లోనే తమ పిల్లలను తమకు అప్పగించడంతో పోలీసులు స్పందించిన తీరుపై తల్లితండ్రులు హర్షం వ్యక్తం చేశారు.

# రేపు తెలంగాణ బంద్ వారికి డీజీపీ స్ట్రాంగ్ వార్నింగ్



హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 17

హైదరాబాద్ ఈనెల 18వ తేదీన వివిధ పార్టీలు తలపెట్టిన బంద్ కార్యక్రమాన్ని శాంతియుతంగా జరుపుకోవాలని డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ బి.శివధర్ రెడ్డి స్పష్టం చేశారు.బి బంద్ పేరుతో అవాంచనీయ సంఘటనలకు గానీ, చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు గానీ పాల్పడినట్లయితే చట్టం ప్రకారం కఠినంగా వ్యవహరిస్తామని డిజిపి అన్నారు. పోలీస్ సిబ్బంది, నిఘా బృందాలు ఎప్పటికప్పుడు పరిస్థితులను పర్యవేక్షిస్తాయని, బంద్ సందర్భంగా ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని డిజిపి సూచించారు. సాధారణ ప్రజలకు సమస్యలు ఎదురవకుండా, బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు. కాగా 42 శాతం బీసీ రిజర్వేషన్ల అమలు కోసం బీసీ సంఘాల ఆధ్వర్యంలో తెలంగాణ బంద్‌కు పిలుపునిచ్చాయి. ఈ బంద్‌కు అధికార కాంగ్రెస్ పార్టీ సహా, బీజేపీ, బీఆర్ఎస్ మద్దతు తెలిపాయి. అటు సుప్రీంకోర్టులో తెలంగాణలో బీసీ రిజర్వేషన్ల అంశంపై రాష్ట్ర ప్రభుత్వానికి బిగ్ షాక్ తగిలింది. హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసిన స్పెషల్ లీవ్ పిటిషన్‌ను సుప్రీంకోర్టు తోసిపుచ్చడంతో..పాత రిజర్వేషన్ల ప్రకారమే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలని సుప్రీంకోర్టు ఆదేశించింది.

# తెలంగాణ రాష్ట్రంలోని అంగన్‌వాడీ కేంద్రాలకు 156 కోట్ల నిధులు విడుదల




హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 17

రాష్ట్రంలోని అంగన్‌వాడీ కేంద్రాల నిర్వహణకు ఆర్థిక శాఖ భారీ మొత్తంలో నిధులను విడుదల చేసింది. పోషకాహార పథకం (ఎస్ఎన్ పీ) కింద సరఫరా చేసిన సరుకుల బిల్లుల చెల్లింపుల నిమిత్తం రూ.బి 156 కోట్లను విడుదల చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. మహిళా శిశు సంక్షేమ శాఖ పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాలలో సరుకులు, కూరగాయలు, గ్యాస్ సరఫరా, కేంద్రాల అద్దెలు వంటి ఖర్చుల కోసం ఈ నిధులను కేటాయించారు. ఈ నేపథ్యంలో పెండింగ్‌లో ఉన్న బిల్లులన్నింటిని తక్షణమే సమర్పించాలని మహిళా శిశు సంక్షేమ శాఖ డైరెక్టరేట్ అన్ని జిల్లాల మహిళా శిశు సంక్షేమ అధికారులను ఆదేశించింది. రాబోయే రెండ్రోజుల్లోగా ఆన్ లైన్ ద్వారా బిల్లులను అప్ లోడ్ చేయాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. ఈ నిధుల విడుదలతో అంగన్‌వాడీ కేంద్రాల నిర్వహణ మరింత సజావుగా సాగనుంది.

# మత్స్య శాఖ అధికారి కార్యాలయంలో ఏసీబీ సోదాలు



వరంగల్ జిల్లా నివాస్ న్యూస్ అక్టోబర్ 1 7

లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడ్డ ఫీల్డ్ ఆఫీసర్.. కొనసాగుతున్న విచారణ.

# నేడే 18న సిఐటియు పట్టణ మహాసభను జయప్రదం చేయండి:సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు భూక్య రమేష్



నివాస్ న్యూస్ కొత్తగూడెం

ఈనెల 18న శనివారం ఉదయం 10 గంటలకు, కొత్తగూడెం సీఐటీయూ కార్యాలయంలో జరగబోతుందనీ సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు భూక్య రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఐటియు కార్మిక హక్కుల కోసం వారి జీతాల పెంపుదాల కోసం సంక్షేమం కోసం నిరంతరం వారి సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేస్తుందన్నారు. దేశంలో ఉన్న కార్మిక వర్గాన్ని చైతన్యవంతం చేస్తూ, కులమతాలకతీతంగా అన్ని వర్గాల కార్మికులు ఐక్యంగా నిలబడి పోరాటం చేస్తుందన్నారు. అన్ని వర్గాల కార్మికులకు అండగా నిలబడుతున్న సిఐటియు మహాసభ ను జయప్రదం చేయాలని అన్నారూ. వివిధ రంగాల లో పనిచేస్తున్న కార్మికులు హాజరవుతున్నారని తెలిపారు .సింగరేణి, అంగన్వాడి ,ఆశా వర్కర్లు, ఆటో మొబైల్ వర్కర్లు, ఆటో డ్రైవర్లు, అద్దె బస్సు డ్రైవర్లు, షాప్ ఎంప్లాయిస్ ,పెట్రోల్ బంక్ కార్మికులు, ఎల్ఐసి, బిఎస్ఎన్ఎల్, ఆర్టీసీ కార్మికులు, ఆశా వర్కర్లు మధ్యాహ్న భోజన కార్మికులు స్వచ్ఛమిత్ర కార్మికులు ప్రభుత్వ హాస్పిటల్లో పనిచేస్తున్న శానిటేషన్ వర్కర్లు మున్సిపల్ కార్మికులు తదితర ప్రభుత్వ ప్రైవేటు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ రంగాలలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులు అవుట్సోర్సింగ్ కార్మికులు అందరూ ఈ మహాసభకు హాజరవుతున్నట్లు తెలిపారు ఈ మహాసభలో ముఖ్యఅతిథిగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏజే రమేష్ , సిఐటియు జిల్లా అధ్యక్షుడు కే బ్రహ్మాచారి, సిఐటియు జిల్లా కోశాధికారి జిలకర కరపద్మ తదితరులు పాల్గొన నున్నారు .ఈ మహాసభలో గత రెండు సంవత్సరాల కాలంలో నిర్వహించిన కార్మిక వర్గ పోరాటాలలో సాధించిన విజయాలు తీసుకున్న నిర్ణయాలు వాటి అమలు తీరు పాలకవర్గాల ప్రభావం కార్మికులపై ఎలా ఉందో సవివరంగా చర్చించి భవిష్యత్తు పోరాటాలకి కార్మిక వర్గ ఐక్యత కోసం కార్మికుల అభ్యున్నతి కోసం కృషి చేసే విధంగా ఈ మహాసభలో నిర్ణయాలు చేయనున్నట్లు వారు తెలిపారు. వివిధ రంగాల్లో పనిచేస్తున్న కార్మికులకు సరిపడా జీతాలు లేక అనేక ఇబ్బందులకు గురవుతున్నారని వారి జీతాలు పెంపుదల కోసం ఆకలి బాధలు తీర్చడానికి పోరాటాల రూపకల్పన చేయనున్నట్లు ఆయన తెలిపారు.

# ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు



ములుగు జిల్లా నివాస్ న్యూస్ అక్టోబర్ 17

అనగా శనివారం రోజు బీసీలకు 42% శాతం రిజర్వేషన్లు కల్పించాలని కోరుతూ బీసీ జేఏసీ పిలుపునిచ్చిన రాష్ట్ర బంద్ కు బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు ములుగు నియోజకవర్గంలోని బీసీ సంఘాలకు రాష్ట్ర బందును విజయవంతం చేయాలి అని కాకులమర్రి లక్ష్మణ్ బాబు కోరారు అసెంబ్లీ లో బీసీ బిల్లు ప్రవేశం పెట్టాలి అని బి ఆర్ ఎస్ పార్టీ నుండి కోరడం జరిగింది

# 30 ఏళ్ల తర్వాత మళ్లీ

## చట్ట సవరణ తర్వాత 'ఇద్దరు పిల్లల నిబంధన' ఎత్తివేతకు అవకాశం




హైదరాబాద్ నివాస్ న్యూస్

అక్టోబర్ 17 హైదరాబాద్ ఇద్దరి కంటే ఎక్కువ సంతానం ఉన్నవారూ స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసేందుకు మార్గం సుగమమైంది. రాష్ట్ర మంత్రిమండలి తాజా నిర్ణయంతో.. 30 ఏళ్లుగా అమల్లో ఉన్న నిబంధనకు బ్రేక్ పడనుంది. కుటుంబ నియంత్రణ చర్యల్లో భాగంగా ఇద్దరి కంటే ఎక్కువ సంతానం ఉన్న వ్యక్తులు పంచాయతీరాజ్ సంస్థలు, పురపాలక సంఘాల ఎన్నికల్లో పోటీకి అనర్హులుగా పేర్కొంటూ 1994లో ఉమ్మడి రాష్ట్రంలో చేసిన చట్టం 1995 మే 31 నుంచి అమల్లోకి వచ్చింది. గత ఏడాది నవంబరులో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ నిబంధనను ఎత్తివేసింది. గత సంవత్సరం డిసెంబరులో దీన్ని ఎత్తివేయాలని రాష్ట్ర ప్రభుత్వం కూడా సూత్రప్రాయంగా నిర్ణయించగా.. పంచాయతీరాజ్ శాఖ అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేసి సమర్పించారు. అయితే, తెలంగాణలో సంతానోత్పత్తి రేటుపై శాస్త్రీయ ఆధారాలు లేకపోవడం, నిబంధన మార్పును కొన్ని వర్గాలు వ్యతిరేకిస్తాయనే కారణంతో ఇద్దరి కంటే ఎక్కువ పిల్లలున్న వారిని పోటీకి అనుమతించేందుకు మంత్రిమండలి నిరాకరించింది. ఇటీవల స్థానిక ఎన్నికల సందడి నేపథ్యంలో నిబంధన ఎత్తివేత కోసం మళ్లీ వినతులు వస్తున్నాయి. దీంతో తాజాగా మంత్రిమండలి ఇందుకు అనుకూలంగా నిర్ణయం తీసుకుంది.

ఇలా ప్రక్రియ..: మంత్రిమండలి ఆదేశాల మేరకు రాష్ట్ర పంచాయతీరాజ్ అధికారులు.. ఆంధ్రప్రదేశ్, ఇతర రాష్ట్రాల్లో ఈ నిబంధన ఎత్తివేతకు అనుసరించిన విధానాన్ని అధ్యయనం చేస్తారు. అనంతరం నివేదికను రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పిస్తారు. మంత్రిమండలి సమావేశంలో దీన్ని ప్రవేశపెడతారు. ఇద్దరి కంటే ఎక్కువ పిల్లలుంటే అనర్హులనే నిబంధన ఎత్తివేత కోసం పంచాయతీరాజ్ చట్ట సవరణకు నిర్ణయం తీసుకుంటారు. శాసనసభ సమావేశాలు ఇప్పట్లో లేనందున ఆర్డినెన్స్ జారీ చేస్తారు. అది గవర్నర్ ఆమోదం పొందితే అమల్లోకి వస్తుంది.

ఎన్నికలు ఆలస్యమైతేనే..: ఈ నెల 23న జరిగే మంత్రిమండలి సమావేశంలో స్థానిక ఎన్నికలను పాత రిజర్వేషన్లతో వెంటనే నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న పక్షంలో ఆ మేరకు ప్రక్రియ ప్రారంభమవుతుంది. సమయం ఎక్కువగా ఉండదు కాబట్టి ఆర్డినెన్స్ ద్వారా చట్ట సవరణ అమలు సాధ్యం కాదని.. పాత నిబంధనతోనే ఎన్నికలు జరుగుతాయని అధికారవర్గాలు భావిస్తున్నాయి. ఎన్నికలు ఆలస్యమైతేనే ఇద్దరు పిల్లల నిబంధన ఎత్తివేతకు అవకాశం ఉంటుందని పేర్కొంటున్నాయి.

# బీసీ జేఏసీ ఆధ్వర్యంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో 42% రిజర్వేషన్ సుప్రీంకోర్టు

మంగపేట మండలం నివాస్ న్యూస్ అక్టోబర్ 17



తిరస్కరించడాన్ని వ్యతిరేకిస్తూ మంగపేట మండల కేంద్రంలో బంద్ కు పిలుపునిచ్చారు బీజేపీ పార్టీ బీసీలకు 42% రిజర్వేషన్ కల్పించకుండా కాలయాపన చేస్తున్నందును బంద్ కు కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు బంద్ కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, బీసీ సంఘాల నాయకులు పెద్ద ఎత్తున బంద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని కోరుతూ.. శనివారం అనగా రేపు ఉదయం 09:00 గంటలకు మంగపేట మండల కేంద్రంలో బీసీ జేఏసీ ఆధ్వర్యంలో బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42% రిజర్వేషన్ కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించగా, అట్టి దాఖలును సుప్రీంకోర్టు తిరస్కరించడాన్ని వ్యతిరేకిస్తూ అలాగే బీజేపీ ప్రభుత్వం బీసీలకు 42% రిజర్వేషన్ రాకుండా అడ్డుకుంటున్నందుకు పిలుపు ఇవ్వడం జరిగింది. ఇట్టి బంద్ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ పూర్తి మద్దతు ఇస్తున్నందున, రేపు మంగపేట మండలం కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, బీసీ సంఘాల నాయకులు అందరూ పెద్ద ఎత్తున పాల్గొని బీసీ జేఏసీ ఆధ్వర్యంలో జరుగు బందు కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని కోరుచున్నాము.

# శృంగారంలో ఉండగా గుండెపోటు వచ్చిందని మొగుడ్ని లేపేసిన భార్య

కరీంనగర్ జిల్లా నివాస్ న్యూస్



అక్టోబర్ 17 డబ్బుల కోసం వేధిస్తున్నాడని కట్టుకున్న భర్తను చంపేసింది ఓ భార్య. కరీంనగర్ లో జరిగిన ఈ ఘటనలో నిందితురాలితో పాటుగా మరో ఐగురుగురిని కరీంనగర్ టూటౌన్ పోలీసులు అరెస్టు చేశారు. కమిషనరేట్‌లో గురువారం సీపీ గౌస్ ఆలం కేసుకు సంబంధించిన వివరాలు వెల్లడించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కత్తి మౌనిక, సురేశ్ 2015లో లవ్ మ్యారేజ్ చేసుకున్నారు. సప్తగిరికాలనీలో నివాసముంటున్నారు. వీరికి ఇద్దరు పిల్లలున్నారు. అయితే ఇటీవల మౌనిక సెక్స్‌వర్కర్‌గా మారింది. అయితే సురేశ్ నిత్యం డబ్బుల కోసం వేధించడంతో విసిగిపోయిన మౌనిక భర్తను చంపాలని నిర్ణయించుకుంది. అయితే ఇందుకోసం తన బంధువులైన అరిగె శ్రీజ, పోతు శివకృష్ణ, దొమ్మాటి అజయ్, నల్ల సంధ్య ఊరాఫ్ వేముల రాధ, నల్ల దేవదాస్ సాయం కోరింది. ఇందుకు వారు కొన్ని సూచనల కూడా ఇచ్చారు. ఒకరోజు వయాగ్రా మాత్రలు కూరలో కలిపి చంపాలని ప్రయత్నించగా, వాసన రావడంతో సురేశ్ దానిని తినలేదు. ప్లాన్ బీలో భాగంగా సెప్టెంబర్17న సురేశ్ మద్యం తాగుతుండగా.. అందులో బీపీ, నిద్ర మాత్రలు పొడిగాచేసి అందులో కలిపింది. అది తాగిన సురేశ్ అపస్మారకస్థితిలోకి వెళ్లాడు. దీంతో సురేశ్ మెడకు చీరను బిగించి, కిటికి గ్రిల్‌కు వేలాడదీసి ఉరేసి చంపేసింది. శృంగారం చేస్తుండగా.. స్పృహ కోల్పోయాడని తన అత్తమామలకు చెప్పింది. వెంటనే సురేష్ ను ఆసుపత్రికి తరలించగా.. అప్పటికే సురేశ్ మృతిచెందినట్లు వైద్యులు వెల్లడించారు. మౌనిక ప్రవర్తనపై అనుమానం వచ్చిన పోలీసులు ఆమె కదలికలపై ఫోకస్ పెట్టారు. లోతుగా దర్యాప్తు చేయగా మౌనిక అసలు నిజం ఒప్పుకుంది. తానే అరిగెశ్రీజ, పోతు శివకృష్ణ, దొమ్మాటి అజయ్, వేముల రాధ, నల్ల దేవదాస్ సాయంతో హత్య చేసినట్లు ఒప్పుకుంది. నిందితులను టూటౌన్ పోలీసులు అరెస్టు చేసి, గురువారం కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించారు..!!

# రైస్ మిల్లర్ల సమావేశంలో మంత్రి నాదెండ్ల

అమరావతి : ఖరీఫ్ ధాన్యం కొనుగోలు ఈనెల 27వ తేది నుండి ప్రారంభిస్తున్నట్లు రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. విజయవాడలోని తాజ్ హోటల్‌లో ఎపి రైస్ మిల్లర్స్ అసోసియేషన్ సభ్యుల సమావేశం శుక్రవారం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 51లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యాన్ని ప్రభుత్వం నిర్దేశించిందన్నారు. ఈ సీజన్‌లో 3,013 రైతు సేవా కేంద్రాలు, 2061 పిపిసి ధాన్యం కొనుగోలు కేంద్రాలు, 10,700మంది సిబ్బందితో ధాన్యం సేకరణకు సిద్ధమవుతున్నట్లు చెప్పారు. గత ప్రభుత్వం చేసిన రూ.1,674 కోట్ల బకాయిలను తీర్చడంలోనూ, ఎన్నో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ మిల్లర్లకు చెల్లించాల్సిన రూ.763 కోట్లను చెల్లించడం ద్వారా కూటమి ప్రభుత్వం పారదర్శకంగా పనిచేస్తుందన్నారు. గతేడాది 34 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామన్నారు. కొన్ని జిల్లాల్లో రైస్‌మిల్లుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని రియల్ టైమ్ గవర్నెన్స్ చేసి చూపిస్తామన్నారు. వాట్సాప్ ద్వారా రిజిస్ట్రేషన్ ప్రక్రియ చేసుకోవచ్చని , హాయ్ అని పంపగానే కొనుగోలు ప్రకియ ప్రారంభమవుతుందన్నారు. రైతుల వద్ద నుంచి ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లోనే ప్రభుత్వం రైతుల ఖాతాల్లో నగదు జమ చేయనున్నట్లు తెలిపారు.

# సమాజానికి దిశా నిర్దేశం జర్నలిస్టులే

## నకిలీ జర్నలిస్టుల ఆటకు తెరపడాలి”
## సమాజంలో జర్నలిజం నాంది కావాలి : చుంచు కుమార్

**హైదరాబాద్ ప్రతినిధి నివాస్ న్యూస్ అక్టోబర్ 17 :**

“నిజం రాసే కలం, సమాజం మారే కలం” అని కాళోజి నారాయణరావు చెప్పిన మాటలను స్ఫూర్తిగా తీసుకొని,

అఖిల భారతీయ ఎలక్ట్రానిక్ జర్నలిస్టు యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు చుంచు కుమార్

తెలంగాణలో నకిలీ జర్నలిజం ఆటను అరికట్టే దిశగా

ఒక కొత్త ఉద్యమానికి నాంది పలికారు.


చుంచు కుమార్ స్పష్టం చేశారు ః

“నిజమైన జర్నలిస్టులు సమాజం కళ్ళు, ప్రజల గొంతుక.

కానీ, నకిలీ జర్నలిస్టుల ఆకతాయి పనుల వల్ల నిజం చెప్పే కలం మూగబోయింది.

సమాజంలో విలువలు నిలవాలంటే ముందుగా నకిలీ జర్నలిస్టుల

దుశ్చర్యలకు చెక్ పెట్టాలి.”



పత్రికా యాజమాన్యాల బాధ్యత కీలకం

చుంచు కుమార్ వ్యాఖ్యానించారు ః

“నకిలీ జర్నలిస్టుల ఆట కట్టించడంలో ప్రధాన పాత్ర పత్రికా యాజమాన్యాలదే.

వారు నిజమైన వర్కింగ్ జర్నలిస్టులను గుర్తించి, నకిలీగా చలామణి

అవుతున్న వారిని భయట పెట్టాలి.

ప్రతి సంస్థ తమ జర్నలిస్టుల వివరాలను ప్రభుత్వానికి

పారదర్శకంగా అందజేయాలి.

ఆధార్ అనుసంధానం ద్వారా డేటా భద్రపరిచితే నకిలీలకు తావుండదు.”

ప్రతి జర్నలిస్టు బాధ్యత – నకిలీలను గుర్తించడం

“మీ చుట్టుపక్కల నకిలీ జర్నలిస్టులను గుర్తించండి.

ఆ సమాచారాన్ని యూనియన్లకు, పోలీసులకు లేదా డిపిఆర్ఓలకు అందజేయండి.

సమాజం మేల్కొలవాలంటే జర్నలిస్టు ముందుకు రావాలి.”

అని ఆయన పిలుపునిచ్చారు.

నిజమైన జర్నలిస్టుల విలువలను కాపాడడం,

నకిలీ జర్నలిస్టుల ఆటలను బహిర్గతం చేయడం

ప్రతి వర్కింగ్ జర్నలిస్టు బాధ్యతగా ఆయన స్పష్టం చేశారు.

“జర్నలిజం త్యాగం – తెలంగాణ గర్వకారణం”

చుంచు కుమార్ గుర్తుచేశారు ః

“స్వతంత్ర భారతదేశం నుండి తెలంగాణ ఉద్యమం వరకు

జర్నలిస్టుల త్యాగమే ప్రజాస్వామ్యానికి నాంది.

కానీ నేడు కొంతమంది నకిలీ జర్నలిస్టుల వల్ల

ఆ గౌరవం భూస్థాపితం అవుతోంది.”

అతను హెచ్చరించారు

“ఇలాగే కొనసాగితే జర్నలిజం విశ్వాసం కోల్పోయే ప్రమాదం ఉంది.

కాబట్టి నిజమైన జర్నలిస్టులు ఐక్యంగా ఒక వేదికపైకి రావాలి.”

“నిజం రాసే జర్నలిస్టు సమాజానికి మార్గదర్శి”

వేమన మాటలను ఉటంకిస్తూ చుంచు కుమార్ అన్నారు

“నిజమంటే నిలవాలి, అబద్ధం ఎగరాలి

కలం పావిత్ర్యం కాపాడిన వాడే నిజమైన పత్రికాధిపతి.”

అతను మరింతగా పేర్కొన్నారు ః

“జర్నలిజం అనేది వృత్తి కాదు – అది సమాజ సేవ.

సమాజాన్ని దిశానిర్దేశం చేయడం జర్నలిస్టు కర్తవ్యమే.”

చుంచు కుమార్ పిలుపు

జర్నలిజం విలువలను కాపాడాలి

సమాజ శ్రేయస్సు కోసం పనిచేసే జర్నలిస్టులను గుర్తించాలి

నకిలీ జర్నలిస్టుల ఆట కట్టడంలో పత్రిక యాజమాన్యాలు కీలక పాత్ర వహించాలి

ప్రతి వర్కింగ్ జర్నలిస్టు నకిలీలను గుర్తించే బాధ్యత వహించాలి

యూనియన్లు, ప్రభుత్వం కలిసి నిజమైన జర్నలిస్టుల డేటాబేస్ రూపొందించాలి

జర్నలిజం విలువలను తిరిగి పునరుద్ధరించాలి

స్ఫూర్తిదాయక నినాదం

“నిజమైన కలం మళ్లీ మేల్కొనాలి

సమాజం మారుతుంది, తెలంగాణ పుంజుకుంటుంది,

ప్రజాస్వామ్యం పునర్జన్మ పొందుతుంది.”

చుంచు కుమార్

అఖిల భారతీయ ఎలక్ట్రానిక్ జర్నలిస్టు యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు

# నామం చెడగొడుతున్నది ఎవరు?”

## మహాత్ముని పేరు చెడగొడుతున్నారా...? గాలికి వదిలేస్తున్నారా...? మళ్లీ గాంధీ రావాల్సిందేనా...? ప్రజా ధర్మ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు చించు కుమార్

**హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 17**

గాంధీ హాస్పిటల్ పరిసరాల పరిశుభ్రత పట్టించుకునేది ఎవరు?

ఉన్నతాధికారుల పరివేక్షణ ఎక్కడ?

సిబ్బంది ఉన్నా సేవ లేదు,

వైద్యులు ఉన్నా మనసు లేదు.

ఇటు గాంధీ ఆసుపత్రిలో సేవలు శూన్యమై,

పరిసరాలు చెత్తతో కప్పబడి,

రోగులు గాలికే వదిలేయబడ్డారు.




అసలు గాంధీ ఆసుపత్రిలో ఉన్నతాధికారులు ఉన్నట్టా? లేక లేనట్టా?

వైద్యం జరుగుతున్నట్టు ఉందా? లేక కేవలం హాజరు పుస్తకాలు నింపుతున్నట్టా?

వైద్య మందిరం – వ్యధ మందిరమైపోయిందా?

మహాత్మా గాంధీ వైద్య మందిరమా? లేక వ్యధ మందిరమా?

వేమన మాటల్లో చెప్పాలంటే ః

“గొప్ప పేరు మోసినా లోపల కుళ్ళినదే!”

అదే ఈ రోజుల్లో మహాత్మా గాంధీ ఆసుపత్రి పరిస్థితి.

ఒకప్పుడు తెలంగాణ వైద్య సేవలకు అగ్రగామిగా నిలిచిన

మహాత్మా గాంధీ వరంగల్ ఆసుపత్రి,

ఇప్పుడు “దుర్గంధ గృహం”గా మారింది.

వైద్యం కోసం అడుగుపెట్టిన రోగి ః

ఆ వాతావరణం వల్లే మరింత రోగిగా మారిపోతున్నాడు.

వార్డులు చెత్తతో నిండిపోయాయి,

గాలిలో దుర్వాసన తాలూకు బాధ ః

రోగుల మనసు, శరీరాన్ని కలిచేస్తోంది.

చూసి చూడనట్టు, విని విననట్టు ః ఇదే ప్రభుత్వ ధోరణి!

ఎన్ని ఫిర్యాదులు చేసినా ః

ఆర్ఎంవో గాని, ఉన్నతాధికారులు గాని

“దున్నపోతుపై నీళ్లు పోసినట్టు” విస్మరించారు.

హాస్పిటల్ కాంపౌండ్ చెత్తతో, చేమలతో, దుర్వాసనతో నిండిపోయింది.

రోగుల కంటే గోడలే ఎక్కువ బాధపడుతున్నాయి.

వేమన ఈ రోజుల్లో ఉంటే ఇలా చెప్పేవారు ః

“పొరల చొక్కా ధరించిన పాముని పూజించుటే మన మాయ!”

ప్రజల ఆరోగ్యం కాపాడాలనే మహాత్మా గాంధీ ఆలోచన,

ఇప్పుడది ప్రజల బాధల దృశ్యంగా మారింది.

స్వచ్ఛత లేకుండా వైద్యం వృథా,

సేవాభావం లేకుండా సిబ్బంది వ్యర్థం.

ఇప్పటికైనా అధికారులు మేల్కొని,

మహాత్మా గాంధీ ఆసుపత్రిని మళ్లీ “ప్రజల ప్రాణాధార మందిరం”గా మార్చాలి.

లేకపోతే గాంధీ ఆత్మ కూడా ఈ దుర్గంధం తట్టుకోలేక ప్రశ్నించవచ్చు ః

“నా పేరు పెట్టి – నామం చెడగొడుతున్నది ఎవరు?”

# బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు ఘన సన్మానం : హెచ్ ఎం రమేష్ రాథోడ్







**నివాస్ న్యూస్, పాల్వంచ**

పాల్వంచ మండలంలోని ప్రాథమికోన్నత పాఠశాల రామచంద్రాపురం లో శుక్రవారం బదిలీ మరియు పదోన్నతి పై వెళ్లిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. గతంలో ఈ పాఠశాలలో సేవలందించిన గుగులోత్ కృష్ణ, భూక్య వినోద, జానకి లతో పాటు పదోన్నతి పై వెళ్లిన సురేష్ బానోత్ లను జగన్నాధపురం కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు వెంకట నర్సమ్మ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమేష్ రాథోడ్ లు శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా హెచ్ ఎం రమేష్ రాథోడ్ మాట్లాడుతూ “బదిలీ లేదా ప్రమోషన్ ప్రతి ఉద్యోగి జీవితంలో సాధారణమైన అంశమే అయినప్పటికీ, పాఠశాలతో, విద్యార్థులతో, గ్రామస్థులతో ఏర్పడిన అనుబంధం మర్చిపోలేనిది అని” అన్నారు. కాంప్లెక్స్ హెచ్ ఎం వెంకట నర్సమ్మ మాట్లాడుతూ, “ఇంత మంచి స్టాఫ్‌తో కలిసి పని చేయడం నా అదృష్టం” అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పి.ఆర్.టి.యు మండల ప్రధాన కార్యదర్శి తేజావత్ వెంకటయ్య, చందర్, రాజేంద్రప్రసాద్, కిషన్, చీమల రాంబాయి, విజయ, జూంకి లాల్, జయమ్మ, చుక్కమ్మ, విద్యార్థులు పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య స్కూల్లో దీపావళి సంబరాలు






ఖమ్మం నగరం శ్రీ చైతన్య పాఠశాల ప్రీ ప్రైమరీ పిల్లలకు దీపావళి సెలబ్రేషన్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిల్లలు ఎంతో ఆనందంగా పాల్గొన్నారు. ఈ సందర్భాన్ని పిల్లలు ఉత్సాహంతో క్రాకర్స్ కాలుస్తూ ప్రతి విద్యార్థి తమ స్నేహితులతో కలిసి ఆనందంగా ఆటలాడారు ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య సంస్థల చైర్మన్ మల్లంపాటి శ్రీధర్ గారు, డైరెక్టర్ శ్రీవిద్య గారు, డీజీఎం చేతన్ గారు, ప్రిన్సిపాల్ రవి గారు, ప్రీ ప్రైమరీ కోఆర్డినేటర్ గౌతమి గారు, పి పి టి ఇంచార్జ్ స్వాతి గారు, ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు

# మేడారం అభివృద్ధిని ఓర్చుకోలేని బడే నాగజ్యోతి

**ములుగు నివాస్ న్యూస్**

అక్టోబర్ 17 మతి తప్పి మాట్లాడుతున్నారని అంటున్న ములుగు మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు గుంటోజు పావని . గత పది సంవత్సరాలు అధికారంలో ఉండి మేడారం అభివృద్ధి చేయని పార్టీ బి.ఆర్.ఎస్.పార్టీ మంత్రి సీతక్క వచ్చిన 20 నెలల్లోనే మేడారం జాతర కోసం ప్రత్యేక నిధులు మంజూరు చేయించి అభివృద్ధికి శ్రీకారం చుట్టింది గత ఐదేండ్లు అధికార పార్టీలో ఉండి మేడారం జాతర కోసం ప్రత్యేక నిధులు మంజూరు చేపించలేని నాగజ్యోతి కాంగ్రెస్ పార్టీ పరిపాలన గురించి మాట్లాడడం సిగ్గుచేటు సీతక్క ఎంతో ప్రతిష్టాత్మకంగా చేస్తున్న మేడారం శాశ్వత పనులను చూడి ఓర్వలేక అసత్య ఆరోపణలు చేస్తున్నారు బి.ఆర్.ఎస్. పార్టీ నాయకులు ప్రపంచం అంతటా సమ్మక్క సారలమ్మ తల్లుల విశిష్ఠత తెలిసేలా మేడారం జాతర ఏర్పాట్లను చేపిస్తుంది సీతక్క గిరిజన సంస్కృతి సాంప్రదాయాలను ప్రపంచం అంతటా చాటేలా మేడారం జాతర అంగరంగ వైభవంగా నిర్వహిస్తుంది శుక్రవారం అనగా ఈరోజున ములుగు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన మండల మహిళా కాంగ్రెస్ ముఖ్య నాయకుల సమావేశం ఏర్పాటు చేయగా అట్టి సమావేశాని కి ములుగు మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు గుంటోజు పావని విచ్చేసి మేడారం జాతర అభివృద్ధిని ఓర్చుకోలేక మంత్రి సీతక్కపై, కాంగ్రెస్ పార్టీపై ఆరోపణలు చేయడం



సిగ్గు చేటని, గత పది సంవత్సరాలు అధికారంలో ఉండి బి.ఆర్.ఎస్. పార్టీ చేయలేని పనులను ఇరవై నెలల అధికారంలోనే చేస్తున్న మంత్రి సీతక్క దార్శనికతను మెచ్చుకోవాల్సింది పోయి, సోయి లేకుండా రాజకీయ పబ్బం గడుపుకోవడానికి సీతక్కని విమర్శించడం మంచిది కాదని అన్నారు ఈ సందర్భంగా గుంటోజు పావని మాట్లాడుతూ మేడారం సమ్మక్క – సారలమ్మ తల్లుల విశిష్ఠత ప్రపంచం నలుమూలల తెలిసేలా మేడారం జాతర ఏర్పాట్లను మంత్రి సీతక్క. ఒంటిచేత్తో చేయిస్తుందని, అయిన కొందరు బి.ఆర్.ఎస్.పార్టీ నాయకులు సీతక్క చేస్తున్న అభివృద్ధిని ఓర్చుకోలేక కావాలని సీతక్క పై అసత్య ఆరోపణలు చేస్తూ రాజకీయ పబ్బం గడుపుకోవాలని చూస్తున్నారని అన్నారు. రాజకీయ స్వార్థం కోసం మేడారం తల్లులను అడ్డుపెట్టుకుని రాజకీయం చేయడం నీచాతి నీచం అని అన్నారు. ఇకనైనా సీతక్క చేస్తున్న మేడారం అభివృద్ధి పట్ల హర్షం వ్యక్తం చేయాల్సింది పోయి, గిరిజన సంస్కృతి సాంప్రదాయాలను ప్రపంచం అంతటా తెలిసేలా చేస్తున్న సీతక్క ని అభినందించాల్సింది పోయి, కావాలని సీతక్క ని విమర్శించడం సిగ్గుచేటని అన్నారు. ఇకనైనా రాజకీయాలు ఏ విషయాల్లో చేయాలి, ఏ విషయాల్లో చేయకూడదు అనే విషయాలు అయిన తెలుసుకోవాలి అని అన్నారు. మేడారం సమ్మక్క – సారలమ్మ తల్లుల వీరగాథ, వారు గిరిజనుల కోసం చేసిన పోరాటం, వారు ప్రాణాలను సైతం అర్పించిన వారు పోరాట పటిమ ప్రపంచం అంతటా తెలిసేలా మేడారం జాతర ఏర్పాట్లు చేస్తుంది సీతక్క ని అన్నారు. గత ఐదు సంవత్సరాలు అధికార బి.ఆర్.ఎస్.పార్టీ అత్యున్నత హోదాలో ఉండి మేడారం జాతర కోసం, గిరిజన ప్రాంతం కోసం, గిరిజనుల కోసం ఒక్క చెంచాడు పని చేయని నాగజ్యోతి నేడు సీతక్క గురించి మాట్లాడడం హాస్యాస్పదం అని అన్నారు. ఇకనైనా నిజాన్ని నిర్భయంగా ఒప్పుకుంటే మనిషిలా అయిన ఉంటావు, స్వార్ధ రాజకీయాల కోసం మేడారం జాతరను వాడుకుందామని చూస్తే నువ్వే బలైతావు అని నాగజ్యోతి కి హితవు పలికారు. ఏది ఏమైనా సీతక్క ని విమర్శించే నైతిక స్థాయి కానీ, విలువలు కానీ నీకు లేవని అన్నారు. ఈ కార్యక్రమంలో ములుగు మండల మహిళా కాంగ్రెస్ నాయకులు అందరూ పాల్గొన్నారు.